

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 07, జూన్ 2024 16 పేజీలు


# గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడు తున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, స్కూల్ యూనిఫామ్‌లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో



నకిలీ విత్తనాల విక్రయాలపై కఠినచర్యలు

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా


8 పేజీలో

వివరాలు 2లో..

- నిషేధిత గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల దందా
- కాసుల కక్కుర్తితో మాఫియా కొమ్ముగాస్తున్న అధికారులు..!
- ఇసుక మేటల తొలగింపు మాటున అక్రమ ఇసుక రవాణా



# షెడ్యూల్ ఏరియాలో అడ్డగోలు అనుమతులు



ములుగు క్రైం, ప్రభాతవార్త:

మంగపేట మండల పరిధిలో షెడ్యూల్ ఏరియాలో పట్టా భూముల్లో ఇసుకమేటల తొలగింపుకు సంబంధించి గిరిజనేతరులకు పర్మిషన్ రద్దు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికి అవినీతి అధికారులు కొందరు నిబంధనలు పాటించకుండా గిరిజనేతరులకు పర్మిషన్ ఇస్తున్నారు. షెడ్యూల్డ్ ప్రాంత మైన పద్దునూర్, నర్సాపూర్ కత్తిగూడెం, గ్రామాల్లో గిరిజనేతరులకు పట్టా భూముల్లో ఎంత మాత్రం అనుమతులు లేవు కానీ భూముల్లోని ఇసుకమేటల తొలగింపు పేరుతో దర్జాగా గిరిజనే తరులు ఇసుక అక్రమ దందాను ముమ్మరంగా కొన సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో గిరిజన ఇతరులకు హక్కు లేదంటూ ప్రభుత్వం ఆర్‌సినంబర్ 116/2021 /టిఆర్/ 5టిఆర్, జనవరి 22.2021.1359 ఫస్లీ ప్రకారం ఓసి, బిసి, ఎఫ్‌సి, ఎస్‌సి క్యాటగిరిల వారికి పట్టా భూముల్లో ఇసుకమేటల తొలగింపుకు అనుమతులను నిషేదింపబడింది. ఈ విషయం ఈ ప్రాంతంలోని తహశీల్దార్లకు స్పష్టంగా తెలుసు అయినప్పటికి ఈ ప్రాంతలోని గిరిజనేతరులు, గిరిజనుల భూములను ఇసుక మేటల తొలగింపు పేరుతో అనుమతులు పొంది తమ అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్నారు.

**తహశీల్దార్‌లకు కాసుల వర్షం -** ఇంటి దొంగల్లా తయారైన కొందరు తహశీల్దారులు అక్రమ సంపాదన కోసం అడ్డదారులు అనుమతులు ఇస్తున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. రెవిన్యూ, మైనింగ్ వ్యవసాయశాఖలోని అవినీతి అధికారుల అండతోనే అక్రమ ఇసుక రవాణా సాగుతుందని వారు






అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌వల్ల జబ్బుల ముప్పు అధికం..!!

వివరాలు 9లో..

# చక్కెర, ఉప్పు తగ్గించకపోతే డేంజర్ బెల్స్..!

- ప్రొటీన్ సప్లిమెంట్లతో కిడ్నీలు పాడయ్యే ప్రమాదం
- ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ కొత్త ఆహార మార్గదర్శకాలు

జనగామ టౌన్, ప్రభాతవార్త :

రోగాల ముప్పును తగ్గించుకునేందుకు చక్కెర, ఉప్పును తినడాన్ని తగ్గించాలని ప్రజలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సూచించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) ఆధీనంలోని ఎన్ఐఎన్ 13సంవత్సరాల తరువాత కొత్త ఆహార నియమావళిని ప్రకటించింది. ప్రజలు ఆహారం, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను

16పేజీలో

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడితో కలసి పట్టణంలోని కిసాన్‌అగ్రిమాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన దుకాణంలో ఉన్న పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలను, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, రైతులకు అమ్మిన విత్తనాల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. ప్రతిరోజు వచ్చిన సరుకు వివరాలు,

# పేరుకే మినరల్.. అంతా జనరల్

అనుమతి లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్లు

ప్రజల జీవితాలతో చెలగాటం

ధనార్జనే ధ్యేయంగా వాటర్ ప్లాంట్‌లు

చోద్యం చూస్తున్న అధికారులు

మరిపెడ, ప్రభాతవార్త

ఎవరేమైతే మా కేంటి మనం బాగుంటే చాలు అనే దోరణితో వాటర్‌ప్లాంట్ వ్యాపారస్థులు రోజురోజుకు ప్రజల ఆరోగ్యంపై పట్టింపు

2లో..



# పేరుకే మినరల్..అంతా జనరల్

మొదటి పేజీ తరువాయి

పట్టింపు లేకుండా విచ్చలవిడిగా తయారవుతున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ధనార్జన కొరకు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన వాటర్ ప్లాంట్‌లు ఇప్పుడు పల్లెలకు సైతం పాకింది. వాటర్‌ప్లాంట్ యజమానులకు అధికారులు తోడవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట. దీంతో వారి సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం. ఇదే అదనుగా భావించిన వాటర్ ప్లాంట్ నిర్వహకులు నిబంధనలను గాలికొదిలేస్తూ ఇష్టారాజ్యంగా మున్సిపాలిటి కేంద్రంలో వాటర్‌ప్లాంట్ యజమానులు వ్యవహరిస్తున్నారనడంలో సందేహం లేదు. నీటిని శుభ్రపరచడం,సాంకేతికతకు తిలోదకాలిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడు తున్నారు. ఎలాంటి అను మతులేకుండా పుట్టగొడుగుల్లా రోజురోజుకు వాటర్‌ప్లాంట్లు పెరిగిపోతున్నాయి.

**-చోద్యం చూస్తున్న అధికారులు:**

ప్రజారోగ్యం పణంగా పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న అనధికార వాటర్‌ప్లాంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మున్సిపాలిటి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ నిర్మించే స్థలంలో సంబందిత అధికారులను పరిశీలించకుండానే నిర్వ హకులు వాటర్ ప్లాంట్ల నిర్వాహణ చేపడు తున్నారు. మరిపెడ మేజర్ గ్రామ పంచాయతీ నుండి మున్సి పాలిటిగా అప్‌గ్రేడ్ అయినందున ప్రజలకు ప్యూరిఫైడ్



నీటిని అందించడంలో అధి కారులు పూర్తిగా విఫల మయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటర్‌ప్లాంట్ నిర్వాహకులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ త్రాగునీటిలో కలుషిత నీరు రావడంతో ప్రజలు మినరల్ వాటర్‌పై మొగ్గుచూపుతున్నారు. వినియోగదారులకు స్వచ్ఛమైన నీటిని అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని మున్సిపాలిటి ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# షెడ్యూల్ ఏరియాలో అడ్డగోలు అనుమతులు

మొదటి పేజీ తరువాయి

వారు ఆరోపిస్తున్నారు. బోగస్ పట్టాలు సృష్టించి కోర్టులను సైతం తప్పుదారి పట్టించి పట్టపగలే అక్రమంగా ఖనిజ సంపదను దోచుకెళుతున్న పట్టించుకున్న నాధుడు లేడని వారు అంటున్నారు. స్పష్టమైన ఆధారాలతో ఉన్నతాధికారులకు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన కంటి తుడుపుగా విచారణలు జరిపి దొంగలను వదిలేస్తున్నారని ఈ దోపిడిలో కొందరు అవినీతి అధికారులకు వాటాలు ఉన్నందునే ఈ అక్రమం బహిరంగంగా యధేచ్ఛగా సాగుతోందని వారు పేర్కొంటున్నారు.

**- కోర్టులను తప్పదారి పట్టిస్తున్న మాఫియా -**

కోట్ల రూపాయలు కొల్లగొట్టడానికి అలవాటుపడిన ఇసుక మాఫియా కొందరి అవినీతి అధికారులను కూడగట్టుకొని కోర్టులను సైతం తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏజెన్సీలోని మైనింగ్ యాక్ట్ 1957లోని సెక్షన్3(ఈ) ప్రకారం గిరిజన ప్రాంతంలో గిరిజన ఇతరులకు పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి నిషేదింపబడిందని వారు పేర్కొంటున్నారు. మైన్స్, టిఎస్ఎండిసి, పిఓ తహశీల్దార్ పరిధిలో కీలకమైన కొందరు అక్రమ సంపాదనకు అలవాటుపడిన అధికారులు, ఒక న్యాయవాది కుమ్మకై హైకోర్టుకు కోర్టుకు తప్పుడు సమాచారం కౌంటర్ వేసి కోర్టు ఆర్డర్ పేరుతో గత 60రోజులకు పైగా పట్టా భూముల్లో ఇసుక తొలగింపు పేరుతో అక్రమ దందాను బహిరంగంగా చేస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందాపై విజిలెన్స్ అధికారులు సైతం రిపోర్టులో ఏజెన్సీలోని భూ బదలాయింపు రెగ్యులైజేషన్ చట్టం 1959 సెక్షన్ 3 ప్రకారం గనులు ఖనిజ



సంపదకు సంబంధించి ఓసి బిసి ఈబిసి ఎస్‌సి క్యాటగిరీల వారికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేవని స్పష్టం చేశారని గిరిజన సంఘాలు పేర్కొంటున్నాయి. అయినప్పటికి గిరిజన చట్టాల ప్రకారం నిషేదింపబడిన కేటగిరీలకు చెందిన వ్యక్తులు తమకు కోర్టు ఆర్డర్ ఉందంటూ ఇసుకను అక్రమంగా పెద్ద ఎత్తున తరలిస్తున్నారని వారంటున్నారు. గిరిజనేతరులకు చట్ట ప్రకారం ఎంత మాత్రం అవకాశం లేని ప్రాంతంలో తమకు కోర్టు ఆర్డర్ ఉందంటూ బుకాయిస్తుంటే చట్టం తెలిసిన ఉన్నతాధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఖనిజ సంపద ద్వారా వచ్చే ఆదాయాన్ని గిరిజనులకు పంచాల్సి ఉండగా గిరిజ నేతరులు చట్ట విరుద్ధంగా పట్టపగలే దోపిడి చేస్తున్నారని వారు విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా ఈ ఇంటి దొంగలను పట్టుకొని అక్రమాన్ని అరికట్టాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సర్కారు బడుల్లో బడిబాట ప్రారంభం

### -ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రముగా నామకరణం

హన్మకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):

రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై సర్కార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గురువారం నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వరంగలన జిల్లాలో కూడా ఈ బడిబాట కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలు 304, ప్రాథమికోన్నత పాఠశాలలు 60, 128 ఉన్నత పాఠశాలల్లో 2435 ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట ప్రారంభమైంది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పేలా చూడాల్సి ఉంటుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే దిశగా కృషి చేసేందుకు విద్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.

**-పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి**



**-ఎండి.అబ్దుల్ హై జిల్లా విద్యాశాఖ అధికారి**

జిల్లాలోని బడిఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, వారికి మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లాలో ప్రవేశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని, ప్రవేశాల సంఖ్య పెంచడమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేస్తున్నామని, గత ఏడాది కన్నా ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేలా అధికారులు, ఉపాధ్యాయులు జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు.

# గ్రూప్ I ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హన్మకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):



జూన్ 9వ తేదీన జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష సజావుగా నిర్వహించుటకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ.. అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరగకుండా గతనంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించామని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరా నిఘా, బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ ఎడ్యుకేషన్/ఎల్కతుర్తి ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట, జిల్లులలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పున: ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యం భారిన పడిన ఆర్ఎంపి వైద్యునికి కంబాల శివలీల ఫౌండేషన్ చేయూత

గుర్రంపోడ్, జూన్ 6, (ప్రభాతవార్త):

గుర్రంపోడ్ మండల మొసంగి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు మహేశ్వరం చంద్రమౌళి గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని గురువారం కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీల మొసంగి గ్రామానికి వెళ్ళి అన్న భీముని ప్రభాకర్ అన్నపూర్ణ ఆర్ఎంపి వైద్యుడు బడుగుల శ్రీనివాస్ యాదవ్, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి మునీర్ షరీఫ్ మొదలగు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను చంద్రమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉన్నవారికి సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక సేవాకర్తలు దాసోజు కృష్ణమా చారి, బడుగుల శ్రీనివాస్ యాదవ్, కటకం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీల డబ్బులు స్వాహా

## పోస్టల్ ఉద్యోగి నిర్వాకం

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

ఉపాధి హామీ కూలీలకు చెందిన డబ్బులను సంబంధిత పోస్టాఫీస్ ఉద్యోగి చాకచక్యంగా స్వాహా చేసిన సంఘటన ఒకటి గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోస్టల్ ఉద్యోగి చేతిలో తాము మోసపోయామని గుర్తించిన సదరు కూలీలు మూకుమ్మడిగా గూడూరు సబ్‌పోస్టాఫీసు వద్దకు వచ్చి పోస్టుమాస్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆ తర్వాత తమకు న్యాయం చేయాలంటూ గూడూరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. ఉపాధికూలీ చెల్లింపులు బయోమెట్రిక్ విధానంలో కాకుండా నేరుగా పోస్టాఫీసు ఖాతాల్లో జమ చేస్తున్న విశయం తెలిసిందే. అయితే దీనిని అదనుగా తీసుకొని పోస్టల్ ఉద్యోగి కూలీల డబ్బులు నొక్కేసిన సంఘటన మండలంలోని పొనుగోడు గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. గతనెల 24న ఇట్టి డబ్బులు విడిపించినట్లుగా ఉన్నట్లు సబ్‌పోస్టాఫీసు అధికారులు గుర్తించినట్లు సమాచారం. నొక్కేసిన మొత్తం రూ.90వేల పైచిలుకు ఉన్నట్లు సమాచారం. పొనుగోడు శివారు టేకులతండాకు చెందిన 32 మంది ఉపాధికూలీలకు చెందిన డబ్బు వారి ఖాతాల్లో జమ కాగా వారితో ఓచర్లపై సంతకాలు చేయించిన సదరు పోస్టల్ ఉద్యోగి ఆ మొత్తాన్ని వారికి చెల్లించకుండా స్వాహా చేసినట్లు తెలుస్తున్నది. ఈ వ్యవహారంపై తమకు జరిగిన అన్యాయం గురించి ఎంపిడిఓ వీరస్వామికి కూడా గురువారం సాయంత్రం మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఉపాధికూలీలు తమకు ఫిర్యాదు చేసింది వాస్తవమేనని దీనిపై వారి నుండి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందిన తర్వాత శుక్రవారం పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంపిడిఓ వీరస్వామి ప్రభాతవార్త కు తెలిపారు. పోస్టల్ ఉద్యోగి ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసిందని, దీనిపై వెంటనే పోస్టల్ ఎఎస్‌పితో మాట్లాడే ప్రయత్నం చేసినా ఫోన్ కలవలేదని ఎంపిడిఓ తెలిపారు. ఈ వ్యవహారంలో ఎఫ్ఎ ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలినా ఆ దిశగా కూడా చర్యలు ఉంటాయని ఎంపిడిఓ తెలిపారు. విచారణ తర్వాత మరిన్ని పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

## నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి రవిచంద్ర

*కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త*



కేసముద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేముల సత్తిరెడ్డి కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం పరామర్శించారు. తనకు సన్నిహితుడైన శ్రీనివాస్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి మృతి పట్ల ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేసారు. సత్తిరెడ్డి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఎంపి రవిచంద్ర వెంట ఆయన సోదరుడు వద్దిరాజు కిషన్, నాగరాజు, సుధీర్‌కుమార్, రాంచంద్రారెడ్డి, యాకుబ్‌రెడ్డి, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ పాఠశాలలో బడిబాట

*గంగారం, జూన్ 6, ప్రభాతవార్త*



మండలంలోని అమ్మ ఆదర్శపాఠశాలగా ఎంపికైన రేపల్లెవాడ గిరిజన ఆదర్శపాఠశాలలో గురువారం పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా హెచ్ఎం ముడిగ రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్స్ ఇస్తూ మధ్యాహ్న భోజనం పెడుతూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతున్నదని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరారు. అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విఓ అధ్యక్షురాలు చంద సాంబలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కమిటి సభ్యులు ఈసం వెంకటలక్ష్మి, ఈసం రాధ, జెజ్జరి మణెమ్మ, ధనసరి రమ పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్న వ్యక్తి మృతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రోడ్డుప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామానికిచెందిన పొన్న కనకయ్య గురువారం ఉదయం ఆస్పత్రిలో మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఇటీవల బచ్చన్నపేటలో పనిముగించుకుని ఆలీంపూర్‌కు ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కనకయ్య కుర్మ సంఘం చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. ఆయన అకాల మృతి సంఘానికి, కుటుంబానికి తీరని లోటు అని సభ్యులు కొనియాడారు. మృతదేహాన్ని స్వగ్రామమైన ఆలీంపూర్‌కు తరలించారు.

## అమీనాపురంలో రేషన్‌షాప్ ఏర్పాటు చేయాలి

*కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త*

కేసముద్రం స్టేషన్‌లో గేటుకు అవతలిపక్క ఉన్న అమీనాపురంలో ప్రత్యేకంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజనసంఘం మండల అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు డిమాండ్ చేసారు. అమీనాపురంలో రేషన్ దుకాణం లేనందున ఆ ప్రాంత ప్రజలు గేటుకు ఇవతలి పక్కన ఉన్న కేసముద్రం రేషన్ దుకాణానికి వెళ్లి ప్రతి నెల రేషన్ బియ్యం తీసుకోవాల్సి వస్తున్నదని, దీంతో అమీనాపురం వాసులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని అన్నారు. రేషన్ బియ్యం మూటలతో రైల్వే గేటు దాటాలన్నా, స్టేషన్‌లోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఎక్కి దిగాలన్నా రేషన్‌కార్డుదారులు ప్రయాసకు గురి కావాల్సి వస్తున్నదన్నారు. ఈ ఇబ్బందులను అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అమీనాపురంలో రేషన్‌దుకాణం ఏర్పాటు చేయాలని శ్రీరాములు విజ్ఞప్తి చేసారు.

## అనారోగ్య బాధితురాలికి మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేత

*మోత్కూర్, ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయాలు అందించడం అభినందనీయమని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్‌లు అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట్ల రాజేశ్వరి ఇటీవల అనారోగ్యం కారణంగా బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతల సహకారంతో అందించిన రూ.36,500 చెక్కును గురువారం బాధితురాలి భర్త రాజుకు వారి చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ప్రతినిధులు దబ్బేటి సొంబాబు, కారుపోతుల వెంకన్న, కోమటి మచ్చగిరి, మెట్టు మంగేష్, మొరిగాల శ్రీను, మొగుల్లపల్లి సోమయ్య, ఎడ్ల శ్రీనివాస్, పులుసాని వెంకట్ రెడ్డి, తమ్మినేని శ్రీనివాస్ రావ్, కొనతం నరేందర్ రెడ్డి, జక్క మోహన్ రెడ్డి, చోల్లేటి నరేష్, నిమ్మల శ్రీనివాస్, శ్యామల ప్రకాష్ రెడ్డి, ఆలకుంట్ల సోమయ్య, గొలుసుల అవిలయ్య, మూల నరసింహ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండలంలోని అర్పనపల్లి అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ హసీనా అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం ఆ పాఠశాలలో ఆమె ప్రారంభించారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పేందుకు మహిళా పొదుపు సంఘాల సభ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహరాజు, పంచాయతి కార్యదర్శి ప్రవీణ్, విఓలు లావణ్య, హరిణి, రాజమణి, అంగన్వాడి టీచర్లు రేణుక, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విత్తన ఎరువుల దుకాణాల తనిఖీ

### -మండల వ్యవసాయ అధికారి సుబ్బూరు సుజాత

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ విత్తన, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాత తనిఖీ చేశారు. మండలంలో వానకాలం సీజన్ గాను మండల కేంద్రంతో పాటు మండలంలోని కాటపల్లి, మూతిరెడ్డిగూడెం గ్రామాలలో విత్తన, ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించి స్టాక్, బిల్లు రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా హెచ్‌టీ లేదా లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో ఆ దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాలం సీజన్‌కి గాను వరి, పత్తి, కంది, పేసర విత్తనాలు సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పూర్తిస్థాయిలో విత్తన విక్రయ బిల్లులను విత్తన డీలర్లు అందజేయాలని వారికి ఆదేశాలు ఇవ్వారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అని రైతులకు మండల రైతులకు సూచించారు. వానాకాలం సీజన్‌కు గ్రామ పచ్చి రొట్టె ఎరువుల అయినటువంటి జీలుగ-69 క్యూటీఎల్స్, జనుము-20 క్యూటీఎల్స్, మొత్తం 89 క్యూటీఎల్స్ 94 మంది రైతులకు అందజేయడం జరిగింది. పత్తి విత్తనాలు విత్తుకునే రైతులు సరిపడా తేమ అనగా 70ఎంఎం(3 సెంటీమీటర్) ఉన్నపుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నగేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బడిబాట కార్యక్రమం ప్రారంభం

*గుండాల ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని పెద్ద పడిశాలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట మారయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండెం శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపించడం మానుకోవాలని తెలిపారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రణమల్ల శ్రీమతమ్మ, ఉపాధ్యాయులు, ఎస్.పారిజాత, సిహెచ్.దుర్గ భవాని, ఎన్.క్రాంతి, ఆశా బేగం, పురుగుల రాములు, జంపాల రాజు, శ్రీధర్, కమిటీ సభ్యులు బందెల పావని, ఆకుల సరిత, గోలి అనిత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే మంజూరి చేయాలి

*చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబందించిన పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ మండల కమిటీ పేర్కొంది. ఈ మేరకు గురువారం ఏర్పాటు అయిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఇప్పటికే నాలుగు విడుతల బకాయిలు ఉన్నాయన్నారు. అంతేగాక పీఆర్సీ కూడా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు వేసవికాలం పూర్తికాక ముందుకే చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి టీ.యాకయ్య, ఉమాశంకర్, కొమురయ్య, రవి, కట్టస్వామి, వీరన్న, నర్సయ్య, వెంకటేశ్వర్లు, మంజుల, రాణి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

*దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త*




బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలని ప్రతి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న హోజనం రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ధీటుగా పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే. అహ్మద్, మహేష్, వీరభద్రయ్య, సుశీల, సంధ్యారాణి, కరుణ, రజిని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చిహ్నం మార్పులపై తహసీల్దార్‌కు వినతిపత్రం

*చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర చిహ్నం మార్పులపై పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలంటూ ధర్మసమాజ్ పార్టీ బాధ్యులు శుక్రవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చిహ్నం మార్పుపై చర్చించిన నేపథ్యంలో ఇందుకు సంబందించిన పలు విషయాలను వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలు అంశాలను ఈ చిహ్నంలో రూపొందించాలని వారు విన్నవించుకున్నారు. ఇదేవిధంగా తెలంగాణ ఏర్పాటుకు విద్యార్థి లోకం ఉద్యమించి ఆత్మ బలిదానాలు చేసుకున్నందున వారి త్యాగాన్ని గుర్తించాలన్నారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు అలువాల శ్రీనివాస్, శివకృష్ణ, స్వామి, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అందిస్తున్న విద్యాసంస్థసెయింట్ జోసెఫ్ పాఠశాల

*రుద్రంపూర్, జూన్ 6 - ప్రభాతవార్త:*

కార్మిక ప్రాంతంలో తక్కువ ఫీజుతో కార్పోరేట్ స్థాయి విద్యను ఈ ప్రాంతంలోని ప్రజలకు అందిస్తున్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్ అని సీపీఐ పార్టీ రుద్రంపూర్ శాఖ సెక్రటరీ తోటరాజు అన్నారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం సాధించేందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డిని గురువారం వారు అభినందించారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ ప్రాంతంలోని అనేక మంది ఈ పాఠశాలలోనే చదివి ఉన్నత స్థానాల్లో ఉండటమే కాకుండా దేశ విదేశాల్లో కూడా రాణిస్తున్నారని, యాజమాన్యం పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టి సంపత్‌కుమార్, ఆముదాల అనీల్, మహ్మద్ మునవర్, అజార్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూ ఏరియా మహాసభలను జయప్రదం చేయండి



*కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:*

జిల్లాలో జరిగే ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇఫ్టూ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూధన్‌రెడ్డి, యాకూబ్ షావలి కార్మిక వర్గాన్ని కోరారు. గురువారం మధుసూధన్‌రెడ్డి అధ్యక్షతన కొత్తగూడెం ఆఫీస్‌లో జరిగిన ఇఫ్టూ జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం కోసం ఇఫ్టూను మరింత బలోపేతం చేయడం కోసం ఈనెల 9వ తేదీన ఇల్లెందు, 10న కొత్తగూడెం, 11న టేకులపల్లి, 13న గుండాల, 15న పాల్వంచ, 16న మణుగూరు, భద్రాచలం ఏరియా కమిటీల మహాసభలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో గోనెల రమేష్, గోపాలరావు, పాయం వెంకన్న, చంద్రశేఖర్, మల్సూర్, మల్లెల వెంకటేశ్వర్లు, సుందర్, శాంతయ్య, రాజశేఖర్, వేల్పుల రమేష్‌లు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను సన్మానించిన గెర్షోమ్



*కొత్తగూడెం టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని ఎదురుగడ్డలో ఉన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నివాసంలో గాంధీపథం ఆధ్వర్యంలో గాంధీపథం కన్వీనర్ గెర్షోమ్ ఆధ్వర్యంలో మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో మొక్కలు నాటించారు. అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యత అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వినోదిని, భూక్యా పాపా, గుగులోత్ నాయిక, చందునాయక్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎర్నెస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజులు తగ్గించకపోతే ఆందోళన చేస్తాం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 6 - ప్రభాతవార్త:*



స్థానిక సెయింట్ మేరీస్ హైస్కూల్ భారీగా పెంచిన స్కూల్ ఫీజులు తగ్గించాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న క్రిస్టియన్ మిషనరీ స్కూల్ అయినటువంటి సెయింట్ మేరీస్ హైస్కూల్ యాజమాన్యం గతంలో ఎన్నడూ లేని విధంగా విచ్చలవిడిగా విపరీతంగా ఫీజులు పెంచడాన్ని ఆయన ఖండించారు. వెంటనే ఈ ఫీజులను నియంత్రించాలని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇందిరానగర్ పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:*

విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అర్హత ఉన్న పిల్లందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మద్యాహ్న భోజనం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ చేశారు. టీచర్ శౌరి ఇన్నయ్య, భవిత ఐఆర్‌పీలు జానకీ, స్వప్న, ఫిజియోథెరపిస్టు రూతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు అంజలి, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## మార్కెట్ లో తూనికల కొలతల తనిఖీలు

*భూపాలపల్లి రూరల్, జూన్ 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తూనికల కొలతల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి శ్రీలత ఆధ్వర్యంలో గురువారం వారంతపు సంతలో వ్యాపారుల దగ్గర తనిఖీలు చేపట్టారు. మార్కెట్లో ప్రజలకు తూనికలు కొలతల మీద అవగాహన కల్పించారు. నియమాలు పాటించని కొంతమంది వ్యాపారులపై కేసులో నమోదు చేసినట్లు తూనికల కొలతల శాఖ అధికారి శ్రీలత తెలిపారు.

## పిడుగుపాటుతో దుక్కిటేద్దులు మృతి...!

*కాటారం, జూన్ 6, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామంలోని ఎస్సి కాలనికి చెందిన మామిడి తిరుపతి అనే రైతుకు చెందిన దుక్కిటేడ్లు ప్రమాదవశాత్తు పిడుగుపాటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వ్యవసాయం చేసుకునే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో దుక్కిటేడ్లు మృతి చెందడంతో తమ వ్యవసాయం కుంటుపడుతుందని, అలాగే విలువైన దుకిటేడ్లు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయి ఉన్నామని ఈ రైతు కుటుంబికులు వెలిబుచ్చారు.దీంతో గ్రామస్తులు, స్థానికులు ప్రభుత్వం తరుపున రైతుకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## గ్రామ మహిళ సమైక్య గ్రూప్ సభ్యులందరూ సూరిపల్లి హైస్కూల్లో పిల్లలందరిని బడిలో చేర్పించాలి

*నెక్కొండ, జూన్ 6, ప్రభాతవార్త*

బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం సూరిపల్లి హైస్కూల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బత్తుల పరమేశ్వర్ అధ్యక్షతన మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహమ్మద్ రజియా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామ మహిళ సమైక్య అధ్యక్షులు తమ తమ గ్రూపులలోని మహిళ మణులకు మీటింగ్ ఏర్పాటు చేసుకొని గ్రూప్ సభ్యులందరి యొక్క పిల్లలందరినీ మరియు గ్రామంలో బడికి వెళ్లే పిల్లలందరినీ సూరిపల్లి హైస్కూల్లో చేర్పించే విధంగా అందరితో మాట్లాడవలసిందిగా కమిటీ సభ్యులకు సూచించారు.అదేవిధంగగా ఉపాధ్యాయ బృందాన్ని వివిధ గ్రూపులుగా ఏర్పాటు చేసి తండాలకు చుట్టపక్కల గ్రామాలకు బడిబాటలో వెళ్లి అత్యధిక సంఖ్యలో విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించవలసిందిగా హెడ్మాస్టర్ సూచించారు.ఈ సమావేశంలో సూరిపల్లి గ్రామ ఎంపీటీసీ మాదాటి శారద శ్రీనివాసు, సూరిపల్లి పిఎస్ హెడ్మాస్టర్ భోజ్య నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు మహమ్మద్ రజియా, బత్తిని శశిరేఖ, మరియు ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సమసమాజం కోసం ఉద్యమించిన మహానేత చంద్ర రాజేశ్వరరావు

**-సీపీఐ కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర**

**కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



దున్నేవారికి భూమిని కావాలని భూస్వామ్య దోపిడీ వ్యవస్థకుగా అంతరాలు లేని సమ సమాజ కోసం ఉద్యమించిన గొప్పనేత సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు.గురువారం హనుమకొండలోని బాలసముద్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి 118వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాలు లేని సమాజం కోసం,భూస్వామ్య,వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు దున్నేవానికి భూమి కావాలని నినదించి వందల ఎకరాల భూమిని పేదలకు పంచిన ప్రముఖులలో చంద్ర రాజేశ్వర రావు ఒకరని అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి సలహాలు ఇచ్చి తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛా వాయువులను ప్రజలు పీల్చుకోవడానికి కృషి చేసిన మహానీయుడని అన్నారు.అంతరాలేని సమాజ స్థాపన కోసం,అంటరాని తన్నాన్ని రూపు మాపేందుకు సహపంక్తి భోజనాలు పెట్టి అందరం సమానమని,కులాలకు,అతీతంగా మతాలకతీతంగా భారత ప్రజలు శాంతి కోసం కృషి చేయాలని చాటి చెప్పారని అన్నారు.భారతదేశానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 25 సంవత్సరాలు పనిచేసి అన్ని వర్గాల ప్రజల కోసం సమస్యలనిరంతరం కృషి చేసిన మహానీయుడు చంద్ర రాజేశ్వర్ రావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల భిక్షపతి, కర్రె లక్ష్మణ్, జక్కు రాజు గౌడ్, కామెర వెంకటరమణ, భాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థిలో బృంద చర్చ నైపుణ్యాలు పెంచాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*



విద్యార్థిలో బృంద చర్చ నైపుణ్యాలు పెంచాలని వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) ఆచార్యులు ప్రొ.రాజా విశ్వనాథన్ అన్నారు. కేయూ ఆంగ్ల విభాగంలో పాలిటెక్నిక్ అధ్యాపకులకు కొనసాగుతున్న మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసి అధ్యాపకులకు తెలియచేశారు. పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకోవాలంటే ఈ నైపుణ్యం అవసరం అన్నారు. తరగతి గదిలో ఈనైపుణ్యం బోధనా ఆవశ్యం అన్నారు. కేవలం విద్య విషయంగానే కాకుండా వృత్తిపరంగా కూడా ఇది అవసరం అని తెలిపారు. సమర్థవంతమైన గ్రూప్ డిస్కర్షన్‌లో ఉండాల్సిన వ్యూహాలు ఏమిటీ, ఇతరులు అవును అనే విధంగా మన ప్రదర్శన ఎలా ఉండాలి, ఇతరులు లేవనెత్తిన అభ్యంతరాలను ఎలా నివృత్తి చేయాలి అందరి మన్ననలను ఎలా పొందాలి ఆ క్రమంలో ఉండాల్సిన లక్షణాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, సాధారణంగా వచ్చే సవాళ్లు, వాటిని అధిగమించే విధానాలను ఆక్టివిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి డాక్టర్ దీపా జ్యోతితోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష టైంటేబుల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా టైం టేబుల్‌ను రీ షెడ్యూల్ చేస్తూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య గురువారం విడుదల చేశారు. ఇందులో మొదటి పేపర్ ఈనెల 11వ తేదీన, రెండవ పేపర్ ఈనెల 13వ తేదీన, మూడవ పేపర్ ఈనెల 15వ తేదీన, నాల్గవ పేపర్ ఈనెల 19న, ఐదవ పేపర్ ఈనెల 21న, ఆరవ పేపర్ ఈనెల 24వ తేదీన ఉన్నట్లు వారు తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల మధ్య జరుగుతాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## ఆశా వర్కర్లకు పరీక్ష పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

*చంద్రుగొండ, జూన్ 6 - ప్రభాతవార్త:*

ఆశా వర్కర్లకు నష్టం కలిగించే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకులు రుక్మిణి మాట్లాడుతూ... గ్రామాల్లో వివిధ రకాల ప్రజలు అనేక రకాల వైద్య సేవలు అందిస్తూ సీనియార్టీ ఉన్న ఆశా వర్కర్లకు సరికొత్తగా పరీక్ష నిర్వహించి ఆశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని అన్నారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్లు ఆశాలకు ఇస్తున్న పారితోషకాన్ని 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. రమాదేవి, రాజేశ్వరి, కుమారి, లక్ష్మీ, అరుణ పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయండి

*చంద్రుగొండ, జూన్ 6 - ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను, బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, ఇంగ్లీష్ మీడియంలో బోధన, డిజిటల్ విద్య, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి అన్నారు.

## బాలసానిని కలిసిన కొత్వాల

*పాల్వంచ టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:*



జిల్లా కాంగ్రెస్ నాయకుడు బాలసానిని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కలిశారు. బాలసానిని కలిసి పుష్పగుచ్చాన్ని అం దిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న టీజీ ఐసెట్ కీ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*

2024-25విద్యాసంవత్సరానికి ఎంబీఏ ఎంసీఏ ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఐసెట్-24 ప్రవేశ పరీక్షా ప్రశాంతంగా జరిగినట్లు కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి తెలిపారు. గురువారం ఉదయం జరిగిన మూడవ సెషన్‌లో 28,256మంది విద్యార్థులకు గాను 25,662మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మొత్తం మీద జూన్ 5,6తేదీల్లో మూడు సెషన్‌లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 116రీజియన్ సెంటర్‌లలో జరిగిన టీజీ ఐసెట్-24ప్రవేశ పరీక్ష మొత్తం 86,156మంది విద్యార్థులకు గాను 77,942మంది (90.47శాతం) హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. వరంగల్ రీజియన్ లోని వరంగల్, నర్సంపేట పరీక్షా కేంద్రాలలో ఉదయం 8పరీక్షా కేంద్రాల్లో జరిగిన మూడవ సెషన్‌లో 1545మంది విద్యార్థులకు గాను 1456మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈనెల 5,6తేదీల్లో మూడు సెషన్‌లలో వరంగల్ రీజియన్‌లని వరంగల్, నర్సంపేటలో ఎంపికచేసిన 8పరీక్ష కేంద్రాల్లో జరిగిన టీజీఐసెట్ -24 ప్రవేశ పరీక్ష మొత్తం 4,659మంది విద్యార్థులకు గాను 4,364మంది హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. టీజీఐసెట్-24ప్రవేశ పరీక్ష ప్రాథమిక కీ జూన్ 8వ తేదీన విడుదల చేస్తున్నట్లు విద్యార్థులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే 8,9 తేదీలలో వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చునని ఆచార్య నరసింహచారి తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**-మీడియా సమావేశంలో వరంగల్**

**ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికి ఎంపి అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు అనేది సహజం అని ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని, ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజల్ని మోసం చేస్తుందని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ వారి ఓట్లను దండుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతో పాటు డబ్బులను కూడా పంపిణీ చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు.ప్రజల తీర్పును శిరసా వహిస్తానని,రానున్న రోజుల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం ఛేశారు.64మంది ఎమ్మెల్యేలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో 8సీట్లకే పరిమితమైందని ఆరు నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో,ముఖ్యమంత్రి ఇంతకుముందు ఎంపీగా గెలుపొందిన మల్కాజిగిరిలో సైతం బిజెపి అభ్యర్థులు గెలిచారంటే సీఎం పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు.6 గ్యారంటీలో 13 అంశాల్లో 5 హామీలను నెరవేర్చకుండానే నెరవేర్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఇంకా ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి ఆక్షేపణ లేకుండా చేస్తున్నటువంటి ముఖ్యమంత్రికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించిందని అన్నారు.ఇది కూడా సీఎం జిల్లా కావడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీని సైతం ఓడిపోవడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మంత్రులంతా కలిసి 15 ఎంపీలను గెలుస్తామని చెప్పినటువంటి వారు 8 సీట్లు గెలిచారని,వారి అంచనాలు తలకిందులు అయాయ్యని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, చింతం యాదగిరి, సయ్యద్ మసూద్, బండి రజనీ కుమార్, జోరిక రమేష్, పోలపల్లి రామ్మూర్తి, చంద్రమోహన్, సల్వాజి రవీందర్ రావు, రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఖలీల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌పై ఆటో డ్రైవర్లకు ఎస్సై నరేష్ అవగాహన

*కొత్తగూడెం క్రైం, జూన్ 6 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎస్సై కే.నరేష్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో కలిసి గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్‌లను ఉద్దేశించి ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలే ప్రధానమని, ప్రతీ ఒక్కరూ లైసెన్సు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించి నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోకూడదని, అతివేగం అనేక అనర్థాలకు దారితీస్తుందని క్షుణ్ణంగా తెలిపారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చూడాలని, త్వరలో పాటశాలలు, కాలేజీలు ప్రారంభమవనున్న నేపథ్యంలో అందరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## వెంకటాపూర్‌లో బడి బాట కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి
ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, సిఎం బ్రేక్ ఫాస్ట్
డిజిటల్ బోధన, వ్యక్తిగత శ్రద్ధ, కో కరికులర్ ఆక్టివిటీస్
జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక
ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం

**వెంకటాపూర్, జూన్ 6, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశం మేరకు ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ల ఆధ్వర్యంలో గురువారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం నుండి బ్యానర్ తో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ర్యాలీగా వెళ్లారు. రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఎస్సీ కాలనీతో పాటు ప్రధాన రహదారులైన పోచమ్మ గుడి మార్గంలో వెళుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు వారికి వివరించారు. ఉచితంగా యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రోజు విడిచి రోజు కోడి గ్రుడ్డు, రాగి జావ వంటి విద్యార్థులకు అందించి వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధన జరుగుతుందని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం తెలిపారు. ఈ బడి బాట కార్యక్రమంలో హైస్కూలు ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఫిరోజ్, సాంబయ్య, కిరణ్, మహేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఒడెల వేణుగోపాల్, అడిచర్ల రాజయ్య, నూనె ప్రవీణ, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.







## ప్రతివిద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలి

జెడ్‌పిహెచ్‌యస్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప



**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

గురువారం మండల కేంద్రంలో జెడ్‌పిహెచ్‌యస్,ఎంపిపియస్,పాఠశాలల ఉపాధ్యాయులు,మహిళ స్వయం సహాయక సంఘాల అధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల తోసమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యయురాలు స్వరూప మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు.అనంతరం ప్రతిజ్ఞ ,విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరాలని పిలుపునిస్తు ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యంపిపియస్ హెచ్ఎం అంజయ్య,సిఆర్‌పి రమేష్, వెలుగు కోర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు స్వాతి, రవికిరణ్, రజిని, వెలుగు సిఎ స్వరూప మహిళసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# టార్గెట్ ప్రైవేటు స్కూల్ వెళ్లే విద్యార్థులు

గంపోనిపల్లెలో బాధ్యతగా బడి బాట కార్యక్రమం
వినూత్నానికి బీజం వేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు
విద్యార్థుల తల్లిదండ్రు లకు హామీ ఇస్తున్న హెచ్.ఎం
ఆర్డీటీఎస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యూటర్
విద్యార్థులకు ఉదయం నుండి సాయంత్రం వరకు బోధన
అటు ఆర్పీగా ఇటు హెచ్ఎంగా సమర్థవంతంగా విధులు






**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :**

ఆమె నిబద్ధత కలిగిన ఓ మంచి టీచర్.., బోధన అంటే తనకు ప్రాణం.., అందులో పేదలంటే ఆమెకు ఎనలేని శ్రద్ధ.., అటు ఆర్పీగా ఇటు ప్రధానోపాధ్యాయురాలిగా సమర్థవంతంగా విధుల నిర్వహణ.., విద్యార్థుల సంక్షేమమే ఆమె ప్రధాన లక్ష్యం..., ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించడానికి తన స్వంత ఖర్చులతో ఓ ట్యూషన్ మాస్టర్.., రెక్కాడితే డొక్కాడని ఆ అందునా ఓ వంద శాతం ఆదివాసీ గిరిజనులు ఉన్న పాఠశాలలో అంకితభావంతో విధులు.., వెరసి ఆమె ఎవరో కాదు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామపంచాయతీ పరిధిలోని గంపోనిపల్లె ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న చల్ల షర్మిల పై ఈ వారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం.., వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామపంచాయతీ పరిధిలోని వంద శాతం గిరిజన గ్రామమైన గంపోని పల్లెలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. ఉపాధ్యాయుల కృషి వలన గ్రామంలో నూటికి నూరు శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే నమోదయ్యారు. ఈ విద్యార్థులకు 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు విద్యార్థులను వినూత్న రీతిలో బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు.అయితే ప్రక్కనే ఉన్న నల్లగుంట గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే పిల్లలను టార్గెట్‌గా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు షర్మిలా టీచర్ ఈ విద్యా సంవత్సరం శ్రీకారం చుట్టారు. నల్లగుంట గ్రామం నుండి గంపోని పల్లె గ్రామానికి సుమారు కిలోమీటరు పైగానే దూరం ఉంటుంది. అయితే అక్కడి నుండి ప్రైవేటు పాఠశాలకు వెళ్లే పిల్లలను గంపోని పల్లె పాఠశాలకు రప్పించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపోకుండా చూడటమే కాకుండా వారి పిల్లలకు ఉత్తమ విద్యబోధన చేసేందుకు సంకల్పించారు. నల్లగుంట గ్రామం నుండి గంపోని పల్లె గ్రామానికి రావడానికి, పోవడానికి ప్రధానోపాధ్యాయురాలు చల్ల షర్మిల తన స్వంత ఖర్చులతో ఆటోను సైతం ఏర్పాటు చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చింది. గ్రామంలోని ప్రజలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీయే గాక దానికి తోడుగా గ్రామస్థులతో ఒక తాత్కాలిక కమిటీ ఏర్పాటు, వారి ఆధ్వర్యంలో ర్యాలీ తీసి, ప్రతిజ్ఞ చేయించారు. అయితే ప్రక్కనే ఉన్న నల్లగుంట గ్రామంలో నుండి ప్రైవేటు పాఠశాలకు చాలా మంది విద్యార్థులు వెళ్తున్నందున వారిని గంపోని పల్లె పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యార్థులకు బోధన చేయడంతో పాటు తాము పనులకు పోయి వచ్చే సరికి సంరక్షించబడతారని విద్యార్థుల తల్లిదండ్రులు టీచర్ కు తెలుపగా, స్పందించిన షర్మిల టీచర్ మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం విద్యార్థులను చదివించడానికి, వారిని సంరక్షించడానికి ఆర్డీటీఎస్ సంస్థ ద్వారా ట్యూషన్ మాస్టర్ ఉంటారని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు ట్యూషన్ టీచర్ విద్యార్థులను చదివిస్తూ వారి సంరక్షణ చూసుకుంటారని ఆమె వివరించారు. ఆమె సంకల్పానికి గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్చర్యం వ్యక్తం చేయడంతో పాటు ప్రధానోపాధ్యాయురాలు షర్మిలతో పాటు సహ ఉపాధ్యాయుడు తిరుపతిలను గ్రామస్థులు, అధికారులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విఓ మౌనిక, అంగన్ వాడీ టీచర్ అంజలి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా డిగ్రీ కాలేజీని ములుగుకు తీసుకురావాలి

బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు

**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :**

గిరిజన మహిళా డిగ్రీ కాలేజీని ములుగు తీసుకురావాలని బిజెవైఎం జిల్లా




అధ్యక్షులు రాయంచు నాగరాజు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెవైఎం జిల్లా పార్టీ సమావేశం గురువారం కత్తి హరీష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 2017, 2018 లో కేజీ టూ పీజీ లో భాగంగా అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలో 22 కాలేజీలను మంజూరు చేయగా అందులో భాగంగా ములుగు జిల్లాకు గిరిజన మహిళా డిగ్రీ కళాశాలని మంజూరు చేయడం జరిగింది. కానీ ఈ డిగ్రీ కళాశాల కొద్ది రోజులు ములుగు మండలంలోని జాకారం గ్రామంలోని వైటిసి భవనంలో తరగతులు నడిపి ఆ తర్వాత స్థల ప్రభావం సరిపోక లేదని ములుగు పట్టణంకు మార్చడం జరిగింది. ఆ తర్వాత కూడా ఇక్కడ స్థల వైశాల్యం మరియు వసతులకు కొదువ ఉందని కారణంతో హన్మకొండ జిల్లా ఒగ్లాపూర్ గ్రామానికి మార్పు చేయడం జరిగింది. అక్కడికి మార్చి ఇప్పటికీ 4 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ మళ్లీ ఇప్పటి వరకు కూడా ములుగుకు మార్చడం జరుగలేదు. దీని వలన ములుగు జిల్లాకు చెందిన డిగ్రీ చదువుతున్న పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఇప్పటి వరకు అయినా ఆదివాసీ మహిళా అయిన సీతక్క మంత్రిగా ఇక్కడ ఉన్నారని తెలిపారు. కాబట్టి దీనిపై దృష్టి కేంద్రీకరించి మళ్లీ ములుగుకు తీసుకు రావాలని, బిజెపి యువ మోర్చ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దొంతిరెడ్డి రవిరెడ్డి, మరియు బిజెవైఎం జిల్లా కార్యదర్శి బోగిరి రాకేష్, ఇనుముల మహేష్, ప్రచార కార్యదర్శి గొట్టిముక్కుల నరేష్ శర్మ, అసెంబ్లీ ఇంచార్జీ బొజ్జ సిద్దార్థ, నాయకులు పోతరాజు రమేష్, సాయి, దేవేందర్, సిద్దు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బరిగలపల్లిలో బడిబాట కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి
ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న

**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :**

ములుగు మండలం బరిగలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా జరిగింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కాయిత పద్మ కుమారస్వామి పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరు ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య తో పాటు విద్యార్థుల వికాసానికి అవసరమైన ఆటలు, పాటలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన సహ పాఠ్యాంశాలు నేర్పిస్తామని తెలిపారు. ఉచితంగా యూనిఫాం, బ్రేక్ ఫాస్ట్, పాఠ్య పుస్తకాలు, రాగి జావ అందజేసి విద్యార్థుల అభివృద్ధికి పాటుపడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ప్రమీల, శిరీషా, శివాజీ, యూత్ అధ్యక్షులు డాంగి సురేందర్, సాయి కుమార్, కుమార్, తల్లిదండ్రులు సుధ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యపు విధుల్లో కన్నాయిగూడెం మండలం





### మండలంలో స్థానికంగా ఉండని అధికార యంత్రాంగం

### అధికారులు పదకొండు గంటలకు తర్వాత రాక మూడుకు ముందే పోకా

### అధికారుల కొరకు గంటల కొద్ది వేసి చూస్తున్నా ప్రజలు

### జిల్లా అధికారులు సైతం పట్టించుకోరు, ప్రజలే ప్రశ్నించాలి

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

మండలనికి అందుబాటులో ఉండని ప్రభుత్వ అధికారులు మండలంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజలకు పారదర్శకతతో కూడిన సులువైనా పరిపాలనా అందించాలనే ఉద్ద్యేశంతో గత ప్రభుత్వం కన్నాయిగూడెంను ప్రత్యేక మండలంగా ఎర్పాటు చేసింది. కాని దీనికి విరుద్దంగా మండల అధికార యంత్రాంగం మండల ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించకుండా ఉమ్మడి మండలమైనా ఏటూర్‌నాగారం మండలంలో ఉంటు కన్నాయిగూడెం మండలంలో విధులకు హాజరవుతున్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఆధికారులు విధులకు ఏసమయం లో వస్తారో, ఎప్పుడు వెల్లుతారో ఎవ్వరికి తేలియదు, ఆయా శాఖల మండల ప్రధాన అధికారులకు సైతం సమాచారం ఉండదు, ప్రభుత్వ పనుల కొరకు కార్యాలయాలకు వచ్చిన ప్రజలు అధికారుల కొరకు గంటల తరబడి ఎదురుచూడల్సినా వింత పరిస్థితి మండలంలో దాపరించింది. ప్రభుత్వ ఉద్యోగులు, మండల ప్రత్యేక అధికారులు పదకోండు గంటల తర్వాత మండలానికి వచ్చి మధ్యాహ్నాం మూడు గంటల తర్వాత వెళ్ళీ పోతారని, కొన్ని సందర్భల్లో కార్యాలయలకు సైతం రాకుండ ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారని దీంతో మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఖాళి కుర్చీలు దర్శనమిస్తాయని మండలప్రజలు పెద్దఎత్తునా చర్చించుకుంటున్నారు.

## కింది స్థాయి సిబ్బందితో ప్రభుత్వ కార్యాలయల నిర్వహణ

ప్రభుత్వ కార్యాలయల్లో కింది స్థాయి సిబ్బంది అయిన సినియర్ అసిస్టెంట్స్, కంప్యూటర్ అపరేటర్స్, అటెండర్స్‌తో కార్యాలయల నిర్వహణ జరుగుతుందని కార్యాలయలకు పనుల కొరకు వచ్చే ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు అధికారులను ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే, సార్ ఇప్పుడే జిల్లా సమావేశానికి లేదా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు వేళ్ళారని కార్యాలయ కింది స్థాయి సిబ్బంది చెప్పుతున్నారనే వాదన ఉంది. అంతేకాదు కన్నాయిగూడెం మండలంలో అంతర్జాల సమస్య ఉందని ఏటూర్‌నాగారంలో కంప్యూటర్‌లో డేటా ఎంట్రి చేయాడనికి వేళ్ళారని అధికారులను కాపాడేందుకు కప్పిపుచ్చే సమాధానాలు కార్యాలయల కింది స్థాయి సిబ్బంది నుండి వస్తున్నాయన్న సంగతి తెసిందే, ఈ పరిస్థితి మండలంలో ఒక్కటి రెండు శాఖల్లోనే కాదు, అన్నిప్రభుత్వ శాఖల్లో తాండవిస్తుందని మండల ప్రజలు అసహనం వ్యక్తపరుస్తున్నారు.

## జిల్లా అధికారులు క్రమశిక్షణ చర్యలు చేపట్టేనా

కన్నాయిగూడెం మండల అధికారుల సమయపాలన పాటించని తీరుపై జిల్లా అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేస్తే జిల్లా అధికారులు ఆరా తీస్తే మండల ప్రధాన అధికారులు సైతం తప్పుడు సమాచారం ఇస్తూ జిల్లా అధికార యంత్రాంగం దృష్టి తమపై పడకుండా ఎప్పటికప్పుడు జాగ్రత పడుతున్నారని ప్రజలు అరోపిస్తున్నారు. మండలంలోని ఈ సమస్యపై జిల్లా అధికార యంత్రాగం కుడా పట్టించుకొవడం లేదనే వాదన ప్రజల్లో బలంగా ఉంది. కన్నాయిగూడెం మండలంలో కనిస మౌలిక సౌకర్యలు ఉండవని దీంతో అధికారులు మండలంలో విధులు నిర్వహించడనికి అసక్తి చూపడం లేదని ప్రజల్లో ఉన్న చర్చ, జిల్లా అధికారులు, సమయపాలన పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు పూనుకుంటే మండలంలో అధికారులు ఉద్యోగానికి లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లిపొతారని, విధులు నిర్వహించరని అందుకే మండలంలోని అధికారులు వారి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించినా జిల్లా యంత్రంగాం, ఏలాంటి చర్యలు చేపట్టరని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మండలంలో కరువైనా ప్రజా పాలన

మండలంలో ప్రజాపాలన లేదని, మండలంలో అధికారులు, విధులకు వస్తున్నారో రావడం లేదో అనే అంశంను ప్రజాప్రతినిధులు కనిసం పర్యవేక్షించడం లేదని ప్రజలు అరొపిసున్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్ అవతారం ఎత్తి నిర్మాణ పనులు చేస్తున్నారని దింతో నిర్మాణ పనుల బిల్స్ కొరకు ప్రజాప్రతినిధులు, అధికారులతో అనుసంధనంగా ఉండవలసిన పరిస్థితి కాబట్టి అధికారులు మండలంలో ఇష్టారితిలో వ్యవహరించిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు అగ్రహం వ్యక్త పరుస్తున్నారు. మరి మండలంలో ఈ వింత పరిస్థితులపై విధ్యావంతులు, యువకులు ప్రజాసంఘులు, ముఖ్యంగా ఓటర్లు అలోచించవలసిన అవసరం ఎంతైన ఉంది.

## మండలంలో పాలన పరిస్థితి, అధికారుల తీరు మారేనా...

మండలంలో అన్ని శాఖల అధికారులు స్థానికంగా ఉంటేనే మండలం అభివృద్ది చెందుతుంది, కాబట్టి ఇప్పటికైనా, స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, కన్నాయిగూడెం మండలంలో అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవాలందిచేలా ములుగు జిల్లా కలేక్టర్ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.








# కొంగాల ఘటనపై మావోయిస్టుల లేఖ విడుదల

## ఏసు కుటుంబానికి సానుభూతి తెలిపిన మావోయిస్టులు

**వాజేడు, జూన్ 06, ప్రభాతవార్త:**




ములుగు జిల్లా, వాజేడు మండల పరిధిలోని కొంగాల అటవీ ప్రాంతంలో జరిగిన ఘటనపై వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి పేరిట సోషల్ మీడియా వేదికగా మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈనెల 3వ తేదీన కొంగాల అడవుల్లో కర్రెగుట్టపై వేటకోసం వెళ్లి బూబి ట్రాఫ్‌ని తొక్కడంతో జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు మరణించాడు. అతని కొడుకు స్వల్పంగా గాయపడిన ఘటనపై చింతిస్తున్నట్లుగా మావోయిస్టులు ప్రకటించారు. ఈ ఘటనలో చనిపోయిన ఇల్లెందుల ఏసు కుటుంబానికి మావోయిస్టు పార్టీ తరుపు సానుభూతి తెలియజేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. సామ్రాజ్య వాదులకు కార్పొరేట్ ప్రయోజనాలకు అడవులను కట్టబెట్టడానికి స్థానిక ప్రజలకు అడవులపై ఎలాంటి హక్కులు లేకుండా చేసి ఆదివాసీలను అ డవులను నుండి తరిమివేయాలని పథకం రూపొందించారని కగార్ పేరుతో మావోయిస్టు పార్టీపై ప్రజలపై దాడులు చేస్తూ నర సంహారం కొనసాగిస్తున్నారని, అందులో భాగంగానే వాజేడు, వెంకటాపురం ఏరియాలలో కూడా మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో దాడులు కొనసాగుతున్నాయని, మా దళాల సమాచారం కోసం కొంత మందిని స్వల్ప ఆర్థిక ప్రయోజనాలతో ప్రలోబపెట్టి ఇన్‌ఫార్మర్‌లు మార్చుకుంటున్నారని, వేటగాళ్ల రూపంలో ఇన్‌ఫార్మర్‌లకు సెల్ ఫోన్‌లు ఇచ్చి అడవులకు పంపుతున్నారు. ఇన్‌ఫార్మర్‌లు ఇచ్చే సమాచారం ఆధారంగా తెలంగాణ గ్రేహౌండ్స్ మరియు ఛత్తీష్‌ఘడ్‌పోలీసులు కలిసి నిరంతరం కూబ్లింగ్‌లు చేపడుతున్నారు. మార్చి 6వ తేదీన వేటగాళ్ల రూపంలో అడవుల్లోకి వచ్చిన ఇన్‌ఫార్మర్‌ల ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రేహౌండ్స్ పోలీసులు పిట్టాపడా అడవుల్లో మా దళం పై దాడి చేశారు. ఈ దాడిలో మా సహకర కామ్రేడ్స్ సంతోష్ (సాగర్)తో పాటు మదీరామ్, లక్ష్మణ్‌లు అమరులయ్యారు. ఈ ఘటన తరువాత కూంబింగ్‌ను మరింత పెంచి అడవులను జల్లెడ పడుతున్నారు. ఆ ఆత్మ రక్షణ కోసం ప్రజలు నిత్యం పనులు చేసే ప్రదేశాలు కాకుండా, ప్రజలు తిరగని ఎత్తైన

కొండలపై అనేక ట్రాప్‌లను ఏర్పాటు చేశారు. ఈ విషయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ అడవుల్లోకి రాకూడదని తెలియజేశాం. దానితో ప్రజలు ఎవరూ అడువుల్లోకి వెళ్లడం లేదు. కానీ పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీల దళాల సమాచార సేకరణతోపాటు పోలీసులు కూంబింగ్‌కు వెళ్లే దారులను క్లియర్ చేయడానికి వేటగాళ్ల పేరుతో కొంత మంది అమాయక ప్రజలను అడవుల్లోకి పంపి తమ రక్షణ కవచంగా ఉపయోగించుకుంటున్నారు. అదే విధంగా ఇల్లందుల ఏసును పోలీసులే మా సమాచారం కోసం పంపారు. అతను మరణించిన తరువాత ఈ ఘటన పై బాధ్యులైన పోలీసులు ఎలాంటి బాధ్యత వహించకుండా మావోయిస్టు పార్టీపై తోసే ప్రయత్నంచేస్తున్నారు. ఈ ఘటనకు పోలీసులే పూర్తి బాధ్యత వహించాలి. ఈ ఘటన సాకుగా చూపి మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా వారి కుటుంబాలను పని పాటలేని కొంత మంది యువకులను కూడబెట్టి వారి ద్వారా ధర్నాలు చేయిస్తున్నారని పోలీసులను అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను వ్యతిరేకించమని ఇల్లెందుల ఏసు కుటుంబానికి, ప్రజలకు పిలుపునిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర దోపిడి ప్రభుత్వాలు ప్రధానంగా బ్రాహ్మనీయ, హిందుత్వ, ఫాసిస్ట్ పాలకులు ఇక్కడ అడవులను, ఖనిజ సంపదను సామ్రాజ్య వాదులకు, కార్పొరేట్‌లకు కట్టబెడుతున్న విషయం ప్రజలంరదికీ తెలసిందే. ఈ ప్రజా వ్యతిరేక , అభివృద్ధి నిరోధక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న మావోయిస్టు పార్టీపై విప్లవ ప్రతి ఘాతుక వ్యూహాత్మక కాగార్ పేరుతో నిర్ణయాత్మక దాడిని కొనసాగిస్తున్నారు. దీని వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని పిలుపునిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

## ఎస్ఐ వెంకటేశ్వరరావు

**వాజేడు , జూన్ 06, ప్రభాతవార్త:**



అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వాజేడు ఎస్ఐ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొంగాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్దాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టబెట్టుకుంటున్న విప్లవ పార్టీలకు ఎవరూ సహకరించవద్దని వాజేడు ఎస్ఐ వెంకటేశ్వరరావు అన్నారు. మావోయిస్టుల వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని అన్నారు. కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అదే విధంగా మావోయిస్టు పోస్టర్స్‌ను చూపించి ఆ పోస్టర్లను ఊళ్లో అంటించి అందులో వారు ఎవరైనా కనిపించినట్లయితే వెంటనే సమచారం అం దించాలని గ్రామస్తులకు తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి వారికి తగివన బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సీఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి



ఈనెల 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, స్కూల్ యూనిఫామ్‌లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఈనెల 9న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు 14కేంద్రాలలో 3,697మంది హాజరవుతున్నందున ప్రశాంత వాతావరణంలో పరీక్ష సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపడుతున్నామన్నారు. అదేవిధంగా స్కూల్ యూనిఫాంలు వందశాతం సిద్ధం చేశామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను సన్నద్ధం చేయాలని, జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నపత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్ర పరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష సమయంలో మూడు గంటలపాటు జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయించాలన్నారు. స్ట్రాంగ్‌రూం నుంచి పరీక్షా కేంద్రానికి ప్రశ్నపత్రాలు తిరిగి పరీక్షా కేంద్రం నుంచి జవాబుపత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్‌రూం నుంచి పోలీస్‌బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందచేయాలని, రిసెప్షన్ సెంటర్‌లో టీజీ పీఎస్సీ అధికారులకు అందచేయాలని ఆదేశించారు.

**-వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు ఉంచాలి..:**

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్నిరకాల విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే 20నుంచి 25రోజుల వ్యవధిలో చాలావరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని ఈసమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నది విస్తృతంగా నరపచారం చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చిరొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్నరకాల విత్తనాల స్టాక్‌లు ఉంచాలని తెలిపారు. ప్రధానంగా పత్తివిత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేనిపక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో ఎక్కడ నాటువేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, వితనతనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పీడీయాక్టు కింద కేసులను నమోదు చేయాలన్నారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతునేస్తం కార్యక్రమం కింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

**-మిషన్ భగీరథ తాగునీటి స్థితిగతులను పరిశీలించాలి..:**

తాగునీటి సరఫరా జిల్లాస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతీ ఇంటికి సరిపడ తాగునీరు సకాలంలో సరఫరా అయేనయందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సీఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఇంటిని సందర్శించి మిషన్ భగీరథ తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు. అదేవిధంగా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ జ్యూట్, బట్టసంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే ప్రతీ విద్యార్థికి రెండుజతల స్కూల్ యూనిఫాం కుట్టించి అందచేయాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ పీ.సీతారాం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

## -గర్భిణి స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి
## -జిల్లా వైద్యాధికారి కళావతిబాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త



జిల్లాలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. గురువారం వైద్యఆరోగ్యశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ ప్రసూతి మరణం అనేది గర్భవతిగా ఉన్నప్పుడు తీవ్రతరం కాబడిన ఏదైనా కారణంచేత మరణించిన మహిళను మాతృమరణం అంటారని పేర్కొన్నారు. ఒక గర్భిణీ స్త్రీ గర్భం ధరించిన వెంటనే కుటుంబ సభ్యులకు గాని దగ్గరల్లోని ఆరోగ్య కార్యకర్త వద్ద నమోదు చేసుకొని క్రమం తప్పకుండా వైద్యులను పరీక్షలు చేయించుకో వాలన్నారు. భవిష్యత్తులో ప్రసూతి, నవజాత శిశువుల అనారోగ్యం, మరణాలను నివారించడానికి సురక్షితమైన మాతృత్వ సేవల నాణ్యతలను మెరుగుపరచడం,



నవజాత శిశువు ఆరోగ్య సేవలను పొందడంలో భవిష్యత్తులో లోపాలను గుర్తించవచ్చన్నారు. ప్రసవ సమయంలో ప్రతి యేటా అరిమిలియన్ మంది మహిళలు మరణిస్తున్నారని అంచనా వేయబడిందని ప్రసవ సమయంలో జీవించి ఉన్న మరో 7మిలియన్లకు పైగా మహిళలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య గణంకాల వల్ల తెలుస్తుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ వెంకట్రాములు,, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విద్య, డాక్టర్ వీరన్న, డిప్యూటీ మాస్‌మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యు కేటర్లు మహేం దర్‌రెడ్డి, పురుషోత్తం, కేవి రాజు, గీత, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, ఎన్‌హెచ్‌ఎం డిపిఒ రుక్మొద్దిన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

## -మూడు రౌండ్ల కౌంటింగ్ పూర్తి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

మూడో రౌండ్ పూర్తి అయ్యేసారికి 18వేల 878ఓట్ల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న ఉన్నారు.తక్కువ ఓట్లు వచ్చిన వారిని ఆఫీసర్స్ ఎలిమినేషన్ చేస్తున్నారు. మూడు రౌండ్లలో మొత్తం 2,85,000 ఓట్ల లెక్కింపు జరిగింది. నాలుగో రౌండ్లో 48013 ఓట్లు లెక్కించాల్సి నవి ఉన్నాయి.మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏ అభ్యర్థికి రాని 50% ఓట్లు,రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాతే తెలువనున్న ఫలితం.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

కురవి, ప్రభాతవార్త



వర్షాకాలం సమీపిస్తుండడంతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డియంహెచ్‌వో అంబరీష అన్నారు. గురువారం మండలంలోని నేరడ ఐఎం సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రతపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాదులకు సంబందించి అన్ని రకాల మందులను సబ్‌సెంటర్‌లో అందుబాటులో ఉంచు కోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విరాజిత, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, ప్రభాతవార్త

ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తులను అర్హులైన అభ్యర్థుల నుండి ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి కల్పనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఇంటర్, డిగ్రీ, పిజి, బి.ఎడ్, ఐటిఐ చదువుతున్న విద్యార్థులు ధరకాస్తు చేసుకోవచ్చన్నారు. స్కాలర్‌షిప్‌కు అర్హులైన బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ విద్యార్థులకు ఆయా నిష్పత్తిలో సీట్లు కేటాయించబడుతాయన్నారు. వివిధ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వం సప్లై చేసే సన్న బియ్యంతో మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించబడుతాయన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9948322446, 6305208131 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## -నోడల్ అధికారి శ్రీనివాసరావు

నల్లబెల్లి, ప్రభాతవార్త



అనుభవం, అంకితభావం అర్హత కలిగిన ఉపాధ్యా యులచే నిర్వహించబడు తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయుడు, నోడల్ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనంలో 2024-25వ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలకు అందించే పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోట్‌బుక్స్‌లను అందజేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొదటి దశలో భాగంగా 8 శాతం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ వచ్చాయని మిగతా 20 శాతం పాఠశాలలు ప్రారంభం అయ్యే రోజు వరకు విద్యార్థులకు అందజేయబడుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, క్రీడాసామాగ్రి అందజేయ బడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదువు కొనుక్కోవాల్సి వస్తుందని అంతకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం, అర్హతల ఉపాధ్యాయులచే రెట్టింపు విద్య లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర, ఉప్పు తగ్గించకపోతే డేంజర్ బెల్స్..!

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించింది. మొత్తం జబ్బుల్లో 56.4జబ్బులకు కారణం అనారోగ్యకర ఆహారమేనని పేర్కొంది. ఆరోగ్యకర ఆహార అలవాట్లు, శారీరక శ్రమ వల్ల గుండెజబ్బులు, బీపీ ముప్పు భారీగా తగ్గడంతోపాటు టైప్2 మధుమేహం ముప్పు 80శాతం వరకు తగ్గుతుందని తెలిపింది. అకాల మరణాల ముప్పును గణనీయ స్థాయిలో తగ్గించవచ్చని పేర్కొంది. వంటల్లో నూనెల వినియోగాన్ని తగ్గించాలని, నూనెగింజలు, నట్స్, సీఫుడ్ ద్వారా శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్‌ను పొందాలని సూచించింది.

**- సమతుల ఆహారం ఇలా..:**

చక్కెర, కొవ్వులు ఎక్కువగా ఉండే అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎక్కువగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం, విభిన్న ఆహారాన్ని తీసుకోకపోవడం కారణంగా ఊబకాయం, సూక్ష్మపోషక లోపాలు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని సంస్థ పేర్కొంది. రోజుకు 20నుంచి 25గ్రాములకంటే ఎక్కువ చక్కెర తీసుకోవద్దని, మనం తినే కార్బోహైడ్రేట్స్ నుంచే ఇంత మొత్తం చక్కెర శరీరానికి అందుతుంది కాబట్టి వేరుగా చక్కెర కలిపిన పానీయాలు, ఆహారాన్ని తగ్గించాలని సూచించింది. సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, శరీరానికి అందే క్యాలరీల్లో 46శాతం ధాన్యాలు, మిల్లెట్స్ నుంచి, 15శాతం క్యాప్పులు, మాంసం, బీన్స్ నుంచి మిగతా క్యాలరీలు కూరగాయలు, పండ్లు, పాలు, నట్స్ నుంచి అందేలా చూసుకోవాలని తెలిపింది. శరీరానికి ఇచ్చే మొత్తం క్యాలరీలల్లో చెక్కర ద్వారా అందేవి ఐదుశాతం లోపు మాత్రమే ఉండాలని, కొవ్వు ద్వారా 30శాతం లోపు ఉండేలా చూసుకోవాలని సూచించింది.



**- ప్రొటీన్ సప్లిమెంట్లు వాడొద్దు..:**

కండలు పెంచేందుకు ప్రొటీన్ పౌడర్లు, సప్లిమెంట్‌లు ఎక్కువగా తీసుకోవడం వల్ల అనేక ప్రమాదాలు ఉన్నాయని ఎన్ఐఎన్ పేర్కొంది. వీటివల్ల కిడ్నీలు పాడయ్యే ముప్పు ఉంటుందని, ఎముకలు క్షీణిస్తాయని తెలిపింది. శరీర బరువులో ఒక కిలోకు రోజుకు 1.6గ్రాముల కంటే ఎక్కువ ప్రొటీన్ తీసుకుంటే అది కండలు పెరిగేందుకు కూడా ఉపయోగపడదని పేర్కొంది.

# నాలాలు ఇలా..వరదొస్తే నీరు పోయేదే ఎలా?

### నగరంలో నాలాల పరిస్థితి అస్తవ్యస్థం
### పూడికతీతపై నిర్లక్ష్యం

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగరంలోని ప్రధాన నాలాలతో పాటు డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్ధాలతో పాటు మట్టి కుప్పలకు నిలయాలుగా మారాయి. వీటిని తొలగించపోతే రాబోయే వర్షాకాలంలో ముంపు తప్పదని స్థానికులు అంటున్నారు. గతంలోనే భారీ వర్షాలకు కురిస్తే వరద నీరు బయటకెళ్లడం కష్టమేనని ఇంజనీర్ల పరిశీలనలో తేలింది. ఇక రేపే, మాపో రుతుపవనాల రాకతో ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే నగరంలో చాలా కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవల చిన్నపాటి వానకే నాలాలు పొంగి నగరంలోని రోడ్లు జలమయ్యాయి. ఎన్నికల కోడ్, ప్రజావాణి రద్దుతో బల్దియా అధికారులు సకాలంలో స్పందించక అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడడమే కాకుండా గత రెండు నెలలుగా నగరంలో కూల్చడం నుండి కట్టడం వరకు ఏ సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సమస్యలు ఇంకా పెరిగి పోయి అభివృద్ధి కుంటు పడి పోయింది. మే నెలలో సుమారు 90 లక్షలతో వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో దాదాపు 29 నాలాల్లో పూడికతీత పనులు చేశారు. కాని ఎన్నికల నిబంధనలు కారణంగా టెండర్లు పిలవకుండా నామినేషన్‌పై పనులు కేటాయించకుండా గుత్తేదారులు మాత్రం పైపైన పూడిక తీసి నాళాలకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్టు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారం మాత్రమే తొలగించి మట్టి ఇసుక మేటలు వదిలేశారు. నాలాల గుండా వరద నీరు సులభంగా వెళ్లే అవకాశం లేకపోవడంతో చినుకు పడగానే వరద నీరు పైకి వచ్చి ముంపు ప్రాంతా లను ముంచేయడంలో ఎటువంటి సందేహం లేదు.





**రెండు డివిజన్లలోని ఫొటోలో ఉదాహరణలు**

వరంగల్ పోచమ్మ మైదాన్, దేశాయపేట్, లేబర్ అడ్డా, ఆటోనగర్ రోడ్డు, ములుగు రోడ్డు, రంగంపేట, 12 మోరీలు, భద్రకాళి నాలాలో తొల గించని మట్టి, ఇసుక మేటలు వదిలేసిన కార ణంగా ఇటీవల కురిసిన వర్షానికి నరగంలోని నాలాలు పొంగి డ్రైనేజీ కాలువల పరిస్థితి ఇలా ఉంటే స్మార్ట సిటీలోని 66 డివిజన్లలోని నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇన్ని రోజులుగా పూడికతీత పనులకు ఇన్నాళ్లూ లోక్‌సభ ఎన్నికల కోడ్ పేరుతో టెండర్లను పిలవలేదు. బుధవారంతో కోడ్ ముగిసినందున ఇకనైనా వరంగల్ నగర పాలక సంస్థ అధికార యంత్రాంగం అత్యవసర పనులపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

**అధికారులు పరిశీలన, సమావేశాలకే పరిమితం**

ముంపు ప్రాంత పరిధిలోని నాలాల్లో ముందస్తు చర్యలకు గాని పూర్తిస్థాయిలో పూడికతీత పనులు గాని చేపట్టడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని నగర ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాధనం వృథా కాకుండా సరైన ప్రణాళికలు, కొత్త ప్రతిపాదనలతో సంబంధిత అధికారులు ముందుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మోటార్ సైకిళ్ళు దొంగతనాలు చేస్తున్న ముఠా అరెస్ట్

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:

వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు నెలల నుండి మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. గురవుఆరం వరంగల్ ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సిఐ పవన్ కుమార్, ఎస్సై వెంకన్నలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మూడు నెలలుగా వరుసగా బైకు దొంగతనాలు జరుగుతుండడంతో డీసీపీ సెంట్రల్ జోన్ భారీ నా పేరు కూడా సతీష్ ఆదేశంతో ప్రత్యేక క్రైమ్ పార్టీని ఏర్పాటు చేశామని, అందులో భాగంగా గురువారం తెల్లవారుజామున వరంగల్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ మీద అనుమానాస్పదంగా వస్తున్నారని పోలీసులను చూసి పారిపోతుండగా రంగు ప్రశాంత్, ఈసంపల్లి ప్రేమ్ కుమార్, మరో మైనర్ బాలుని అదుపులోనికి తీసుకొని విచారించగా వారు ముగ్గురు మద్యానికి జల్సాలకు అలవటు పడి ఒక ముఠాగా ఏర్పడి వారి జాల్సలకు సులభంగా డబ్బులు సంపాదించుటకు మోటార్ సైకిల్ దొంగతనం చేయడానికి నిశ్చయించుకుని రాత్రి వేళ్లలో తిరుగుతూ అనేక మోటార్ సైకిల్లు దొంగలించారని తెలిపారు. వరంగల్ సెంట్రల్ జోన్ మిల్స్ కాలనీ, ఇంతే జార్ గంజ్, మట్టేవాడ సుబేదారి హనుమకొండ పరిధిలో గత మూడు నెలల నుండి మొత్తం ఎనిమిది మోటార్ సైకిళ్లను దొంగిలించారని దొంగతనం చేసిన మోటార్ సైకిళ్లను రంగు ప్రశాంత్ తన ఇంటి వద్ద ఉన్న నరసింహారావు హాస్పిటల్ దగ్గర ఎవరికి అనుమానం రాకుండా పార్కింగ్ లాగా పెట్టి తన ఊరు నస్కల్, జనగామలో తనకు తెలిసినవారికి మోసపూరిత మాటలు చెబుతూ తనకు తెలిసిన వారు డబ్బులు అర్జెంటుగా ఉండి తన దగ్గర వాళ్ల బైకులు అమ్ముతున్నారని ముందుగానే రూ.10వేల చొప్పున మూడు బైకులకు 30వేలు వసూలు చేసి గురువారం వారికి మూడు బైకులు ఇవ్వడానికి తెల్లవారుజామున బయలు తేరడంతో వారిని పట్టుకుని మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మోటార్ సైకిళ్లతో పాటు పదివేల రూపాయలు నగదు సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి పంపించామని తెలిపారు. వీరిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై వెంకన్న, క్రైమ్ పార్టీ రవీందర్ రెడ్డి, శివకృష్ణ, మండపేట, ఉపేందర్‌లను ఏసీపీ, డిసిపిలు అభినందించారు.






## పోలీసు అధికారులకు కొత్తచట్టాలపై అవగాహన ఉండాలి

### -వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జూలై 1నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతీ ఒక్క పోలీసు అధికారి కొత్తచట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని వెస్ట్‌జోన్ డీసీపీ పోలీసు అధికారులను సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారీగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను వెస్ట్‌జోన్ డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, వర్దన్నపేట డివిజన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారాం మాట్లాడుతూ జూలై ఒకటవ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్తచట్టాలను అమలుచేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేదీనుంచి కొత్తచట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్తచట్టాల గురించి ప్రతీ ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికి విడతల వారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్తచట్టాలైన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాఅధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి, ఎస్ఐ సృజన్, నర్మెట ఎస్ఐ కె.శ్రీకాంత్‌తోపాటు కె.అనిల్‌కుమార్, పి.బాబు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చిట్యాల, ప్రభాతవార్త**

చిట్యాల మండల కేంద్రానికి చెందిన మృతురాలు బుర్ర వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ మహిళ విభాగం లో సీనియర్ నాయకురాలుగా పనిచేసిన వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు చిలుకల రాజకొమురయ్య, ఒరం సమ్మయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్, మాజీ సర్పంచులు పూర్ణచంద్రరావు, మన్నెం శ్రీనివాసరావు, గుర్రపు తిరుపతి, అల్లం రాజు, ఆరేపల్లి నరసింహారాములు, గంగాధరి రవీందర్, శనిగరపు మొగిలి, బుర్ర మల్లేష్, పాల్గొన్నారు.



# డీఈఈసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము

జనగామ టౌన్, ప్రభాతవార్త : డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడి), డిప్లమో ఇన్ ప్రి-స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సులు చదువాలనుకునే ఆసక్తిగల విద్యార్థులు టీజీ డీఈఈసెట్-2024 ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్ తత్సమాన విద్యార్హతలు గల విద్యార్థులు ఈనెల 8వ తేదీ నుంచి 30వ తేదీవరకు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ పరీక్ష వచ్చేనెల 10వ తేదీన ఆన్‌లైన్‌లో సిబిటి పద్ధతి నిర్వహిస్తారని తెలిపారు. టీజీ డీఈఈసెట్ ర్యాంక్ ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో చేరి రెండుసంవత్సరాల ఈ కోర్సులను అభ్యసించవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు 17ఏండ్లు నిండి ఉండాలని, గరిష్ట వయోపరిమితి లేదని అన్నారు. ఈ కోర్సులను సంతృప్తికరంగా పూర్తి చేసుకున్న వారు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టవచ్చని, పూరినత వివరాల కొరకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఉపాధిహామీ పనిదినాలు పెంచాలని కలెక్టరేట్ ముందు ధర్నా




జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త : ఉపాధిహామీ పనిదినాలను పెంచాలని నిరసిస్తూ జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు జనగామ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు, కూలీలు ధర్నా నిర్వహించారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగపురం రమేష్ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్ ముందు ఏఐఎవియు జెండాలు, బ్యానర్లు పట్టుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ అధికారి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగపురం మహేందర్, ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఉపాధిహామీ వందరోజుల పనిదినాలను రెండువందల రోజులకు పెంచాలని, ఎలాంటి కొలతలు లేకుండా రోజువారి వేతనం రూ.600లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రమాదబీమా కింద రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గతంలో ఇచ్చినవిధంగా పేస్లిప్పులు ఇవ్వాలని, ఉపాధిహామీ కూలీలకు పనిముట్లు అందచేయాలని, భూమిలేని నిరుపేదలకు ఒకసంవత్సరానికి రూ.12వేలు అందించాలని, పేదలందరికి ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జనగామ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీలకు పీహెచ్‌సీలలో అవకాశం కల్పించాలి



జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ అండ్ పీఎంపీలకు పీహెచ్‌సీలలో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీగా జనగామ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా కలెక్టరేట్ ముందు రిలేనిరాహారదీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ అండ్ పీఎంపీలకు పీహెచ్‌సీలలో అవకాశం కల్పించాలని, అలాగే ఎన్ఎంసీ అధికారులు ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలన్నారు. గ్రామాలలో వైద్యసేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ కానివారికి ప్రభుత్వం వెంటనే శిక్షణ అందించాలని కోరారు. ర్యాలీ, రిలేనిరాహారదీక్షలు జనగామ జిల్లా ఆర్ఎంపీ అండ్ పీఎంపీలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బడిబాట



తరిగొప్పుల, జూన్ 6 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలకేంద్రంలో గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వ బాలురు, బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలల ఆధ్వరనయంలో బడిబాట ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, పిల్లల చదువుకు అన్నివిధాల సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, కేజీబీవీ ఎస్ఓ రజిత, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు పరీక్ష పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

చంద్రుగొండ, జూన్ 6 – ప్రభాతవార్త: ఆశా వర్కర్లకు నష్టం కలిగించే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని గురువారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటీయూ మండల నాయకులు రుక్మిణి మాట్లాడుతూ... గ్రామాల్లో వివిధ రకాల ప్రజలు అనేక రకాల వైద్య సేవలు అందిస్తూ సీనియార్టీ ఉన్న ఆశా వర్కర్లకు సరికొత్తగా పరీక్ష నిర్వహించి ఆశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదని అన్నారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్లు ఆశాలకు ఇస్తున్న పారితోషకాన్ని 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, రాజేశ్వరి, కుమారి, లక్ష్మీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్‌పై ఆటో డ్రైవర్లకు ఎస్సై నరేష్ అవగాహన



కొత్తగూడెం క్రైం, జూన్ 6 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎస్సై కే.నరేష్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో కలిసి గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలే ప్రధానమని, ప్రతీ ఒక్కరూ లైసెన్సు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, చట్టాలను గౌరవించి వాటిని పాటించి నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ఎక్కించుకోకూడదని, అతివేగం అనేక అనర్ధాలకు దారితీస్తుందని క్షుణ్ణంగా తెలిపారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా చూడాలని, త్వరలో పాఠశాలలు, కాలేజీలు ప్రారంభమవనున్న నేపధ్యంలో అందరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

# జూలూరుపాడులో బడిబాట ప్రారంభం

జూలూరుపాడు, జూన్ 6 – ప్రభాతవార్త: మండలంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎంలు లక్ష్మీనర్సయ్య మొదటి రోజు న్యూ కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ యూనిఫాం క్రమశిక్షణ కలిగిన విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల మానసిక శారీరక వికాసం కోసం చక్కటి ఆట స్థలంలో ఆటలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో జరిగిన సన్నాహక కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్, గ్రామ దీపిక స్వయం సహాయక గ్రూపు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. టీచర్లు రామిశెట్టి శ్రీనివాసరావు, రామనాథం, గురుమూర్తి, కృష్ణ, లలిత, సరోజ, పాఠశాల కమిటీ ఛైర్మన్ ప్రశాంతి, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

# వాస్విక్ ఫౌండేసన్ వారిచే పండ్లరసాలు పంపిణీ




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : బచ్చన్నపేట మండలకేంద్రంలో వాస్విక్ ఫౌండేషన్ వారిచే ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ కుమార్తె మహతి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికి పండ్లరసాలను పంపిణీచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలు ఆముదాల భూపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాజనర్సయ్య, గంధమల్ల నరేందర్, జంగిటి సిద్దులు, షబ్బీర్, క్రాంతి పాల్గొన్నారు.

# బడిబాటను విజయవంతం చేయండి

చంద్రుగొండ, జూన్ 6 – ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను, బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, ఇంగ్లీష్ మీడియంలో బోధన, డిజిటల్ విద్య, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలో బడిబాట ర్యాలీ నిర్వహించడమైంది. ఈ రానయలో మండల పరిషత్ అభివృద్ధి పరిషత్ అధికారి అశోక్, ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎండీ వాజిద్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటిచెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేయాలి

**-మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్**

నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)

దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో తాటిచెట్లు అక్రమంగా నరికిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఆబ్కారి సిఐ నరేష్ రెడ్డికి మోకుదెబ్బ ఆధ్వర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కులాలలో గౌడ కులస్తుల వృత్తి అత్యంత ప్రమాదకరమైనదన్నారు. నిరంతరం చస్తూ బతుకుతున్న గౌడ వృత్తి సంబంధమైన తాటి, ఈత చెట్లను అభివృద్ధి పేరుతో, రోడ్డు వెడల్పు, చెరువు కట్టల మరమ్మత్తుతో విచ్చలవిడిగా నరికి వేస్తున్నారని ఆరోపించారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వం బెల్టు షాపులను అనుమతులు ఇవ్వడం వల్ల గౌడ్‌లకు కల్లు అమ్ముకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల స్వార్థపూరిత ఆలోచన వల్ల కల్లుగీత పరిశ్రమ ఉనికి లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే పాలకులకు గౌడ కులస్తులు గుర్తుకు వస్తారని, అనంతరం మరచిపోతున్నారన్నారు. తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రమేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెబోయిన కోటి గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్, ఎంపిటిసి బండి జగన్నాధం గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు బొమ్మగాని సదానందం గౌడ్, పొనకల్ గౌడ్ సంఘం అధ్యక్షులు పిల్లల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజయ్య గౌడ్, బొట్టు పెద్ద మనిషి బొమ్మగాని రవీందర్ గౌడ్, బొమ్మగాని రాజయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు, కార్యదర్శి బొమ్మగాని సుధాకర్ గౌడ్, డైరెక్టర్‌లు గాజుల బుచ్చయ్య గౌడ్, బురగాని సుమన్ గౌడ్, బొమ్మగాని సారంగపాణి గౌడ్, బండి గవాస్కర్ గౌడ్, మడిపెల్లి వినయ్ గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# బలరాంనాయక్ కృషికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**-కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు**

నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)



జూన్ 4వ తేదిన వెలువడిన పార్లమెంట్ ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట పట్టణంతో సహా 283 బూతుల్లో అత్యధికంగా 55111 ఓట్ల రికార్డు స్థాయిలో మెజారిటీ ఇచ్చిన నర్సంపేట నియోజకవర్గ ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ పైన ఉన్నటువంటి నమ్మకంతో విశ్వాసంతో నూటికి నూరు శాతం ఓటు వేసిన అన్ని వర్గాల ప్రజలకు ఈ యొక్క ఎన్నికల్లో బాధ్యతగా గెలుపే లక్ష్యంగా అనునిత్యం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల నాయకులకు, కార్యకర్తలకు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలి

నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని నర్సంపేట మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ అన్నారు. గురువారం ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రాష్ట్ర చిహ్నం మార్పును ఆహ్వానిస్తూ ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర చిహ్నం రూపొందించడం జరిగిందన్నారు. ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల వారసత్వ ప్రేరణను కొనసాగించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ధర్మసమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

నల్లబెల్లి, జూన్ 6, (ప్రభాతవార్త)



తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకంలో ప్రతి వ్యక్తి భాగస్వామ్యమై సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కేంద్ర బ్యాంక్ నోడల్ అధికారి ప్రవంతి పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండల కేంద్రంలో గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్‌లోని తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకానికి సంబంధించిన కరపత్రాన్ని బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కోసం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాంచ్ మేనేజర్ నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సహకార కేంద్ర బ్యాంకులోని దశాబ్ది డిపాజిట్ పథకం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించింది. బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బులకు అత్యధిక వడ్డీ రేటు 8.10 శాతంతో కాల పరిమితిని బట్టి బ్యాంకు ఖాతాదారునికి చెల్లించబడుతాయని ఆమె పేర్కొన్నారు. అత్యధికంగా ఐదు లక్షల వరకు డిపాజిట్ సౌకర్యం నెలవారితో పాటు మూడు నెలలకు ఒకసారి వడ్డీ సౌకర్యం కల్పించబడిందన్నారు. ఈ అవకాశం సెప్టెంబర్ ఒకటి 2024 వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నల్లబెల్లి మండల ప్రజలతో పాటు డిసిసిబి బ్రాంచి పరిధిలో గల మండలాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌పిఐ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)



ఈ నెల 16న హైదరాబాద్‌లో జరిగే భూమిని పంచు బడ్జెట్ పెంచు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చేపట్టిన రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ బెజ్జ తారకం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను సాంబయ్య, అంకేశ్వరపు రమేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పేదరిక నిర్మూలన జరిగి ఆర్థిక సమానత్వం సాధించాలంటే ప్రతి పేదవారికి సొంత భూమి ఉండాలని భావించి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన హక్కుల నేత బోజ్జా తారకం ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో భూ పంపిణీ ప్రధాన ఎజెండాగా పని చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఈ నెల 16న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జన్ను సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్స్ అంకేశ్వరపు రమేష్, రాముల పైడి, పీసరి రంజిత, ఎండి. హసీన, భేగం, గునిగంటి రమేష్, కనుకుల శారద, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన షాపు యజమానులు నిబంధనలు పాటించాలి

నర్సంపేట, జూన్ 6, (ప్రభాతవార్త)



విత్తన, పురుగు మందులను విక్రయించే యజమానులు ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి రైతులకు విక్రయించాలని టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నగేష్ అన్నారు. గురువారం జిల్లా స్థాయి విత్తన టాస్క్ ఫోర్సు బృందం నర్సంపేట పట్టణంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణంలో ఉన్న అన్ని విత్తన దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్స్‌ను విత్తన నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అధికృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు తీసుకొనే సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకొని రశీదు, విత్తన ప్యాకెట్‌ను విధిగా భద్రపరుచుకోవాలని తెలిపారు. డీలర్లు, రైతులకు పూర్తి వివరాలతో బిల్లు ఇవ్వాలని, ఎంఆర్‌పి ధరలకే విత్తనాలు విక్రయించాలని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నగేష్, నర్సంపేట ఏడీఏ సురేష్, వేణు, విజయ్, టీ.క్రిష్ణకుమార్, ఏఈవో నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, జూన్ 6, (ప్రభాతవార్త)



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుంధతి అన్నారు. మండలంలోని గుడ్డేల్లులపల్లి, చంద్రయ్యపల్లి, గ్రామాల్లో వన నర్సరీ డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనంను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరికి మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. కంపోస్టు ఎరువులు తయారయ్యే విధానం గురించి తెలుసుకున్నారు. అనంతరం అన్ని రకాల మొక్కలను పెంచుతున్నారు. వన సేవకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నరేష్, రజిని పాల్గొన్నారు.

# పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, జూన్ 6, (ప్రభాతవార్త)



నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చని కేంద్ర బ్యాంకు నోడల్ అధికారి ప్రవంతి అన్నారు. మండలంలోని మహ్మదాపురం నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం తెలంగాణ ప్రశాంతి డిపాజిట్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకులో డిపాజిట్ చేసిన డబ్బులకు అత్యధిక వడ్డీ రేటు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమేష్, గోవర్ధన్, స్వామి, సంజీవరెడ్డి, అనిల్, రాజు, సురేందర్, ప్రకాష్, సాంబయ్య, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# డిసిసిబి తాత్కాలిక చైర్మన్‌కు షాక్...!!

## సమావేశాన్ని బాయికాట్ చేసిన డైరెక్టర్లు

## డిమాండ్లు ఎజెండాలో పెడితేనే హాజరవుతాం

## చైర్మన్ సీఈఓ ఒంటెత్తు పోకడలతో అంతా అస్తవ్యస్తం



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఖమ్మం డిసిసిబి కీలక సమావేశానికి హాజరుకాకుండా డైరెక్టర్లు బాయికాట్ చేసి తాత్కాలిక చైర్మన్‌కు షాక్ ఇచ్చారు. గురువారం జరగాల్సిన డిసిసిబి పాలక మండలి కీలక సమావేశం అనూహ్య పరిణామాలతో వాయిదా పడింది. ప్రస్తుత తాత్కాలిక డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పాలక మండలంలోని డైరెక్టర్ల అభిప్రాయాలకు ఎంత మాత్రం విలువనివ్వకుండా అగౌరవంగా చూస్తున్నారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. డిసిసిబికి సకాలంలో చేరుకున్న డైరెక్టర్లు 14 మంది మీటింగ్ హాల్‌లోకి వెళ్లకుండా పక్కనే ఉన్న గెస్ట్ హౌస్‌లో ఉండి నిరసన తెలియజేశారు. చైర్మన్ సీఈవో వివిధ విభాగాల అధికారులు మీటింగ్ హాల్లో చాలా సేపు నిరీక్షించి ఆ తర్వాత వెళ్లిపోయారు. ఈ విధంగా జరగడం ఖమ్మం డిసిసిబి చరిత్రలో ఇదే తొలిసారి అని కొందరు పేర్కొంటున్నారు. తాత్కాలిక చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సీఈఓగా ఉన్న అధికారి మధ్య సఖ్యత లేదని, వారిద్దరి మధ్య ఘర్షణ వాతావరణం కారణంగా పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిద్దరి ఒంటెద్దు పోకడల కారణంగానే తాము ఈ సమావేశానికి వచ్చి కూడా నిరసన తెలియజేసి బాయికాట్ చేయాల్సివచ్చిందని డైరెక్టర్లు తెలిపారు. సమావేశం సందర్భంగా తమను కలిసిన పాత్రికేయులతో డైరెక్టర్లు మాట్లాడారు.

**– మేము పంపిన రిజిస్టర్ పోస్టు కాపీని చించి వేశారు –**

పూర్తి స్థాయిలో ఈ చైర్మన్ ఎన్నికకు సంబందించి తీర్మానం చేయాలని దాదాపు డైరెక్టర్లంతా సంతకాలు చేసి ప్రస్తుత తాత్కాలిక చైర్మన్‌కు రిజిస్టర్ పోస్టులో లెటర్ పంపితే, ఆ అర్జీని చించి చెత్తబుట్టలో వేశారని, ఇది తమను అవమానించినట్లుఅని డైరెక్టర్లంతా ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. గత సమావేశంలోనే పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నికకు తీర్మానం ప్రవేశపెట్టాలని తాము సంతకాలు చేసి చైర్మన్‌కు లెటర్ ఇస్తే, ఇప్పుడు కుదరదని చెప్పారని తెలిపారు. వచ్చే సమావేశంలో పెడదా అనగా అది ఎప్పుడు అని అడగగా, మూడునెలల్లో ఎప్పుడో పెడతాం అని సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అయితే 15 రోజుల్లో సమావేశం జరపాలని తాము కోరగా మీరు ఎవరు చెప్పడానికి అంటూ తమ పట్ల లెక్కలేనితనంగా వ్యవహరించారని డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. దాంతో గత్యంతరం లేక ఒక ముగ్గురు డైరెక్టర్లు మిగతా అందరూ డైరెక్టర్లతో సంతకాలు చేయించుకొని టెస్కాబ్ కార్యాలయానికి వెళ్లి లెటర్ ఇచ్చే ప్రయత్నం చేశామని అయితే వారు మీ డిసిఓకి ఇవ్వండి అని చెప్పగా డిసిఓకి ఇచ్చే ప్రయత్నం చేస్తే ఆయన సెలవులోఉన్నారని తెలిపారు. కాగా ఆ ఆర్జీని బైలా ప్రకారం ప్రస్తుత చైర్మన్ రిజిస్టర్ పోస్టులో పంపగా ఆ పోస్టును తీసుకున్న వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు చైర్మన్ ఆ లెటర్‌ని చించి చెత్తబుట్టలో వేశారని డైరెక్టర్లు పేర్కొంటున్నారు. అదే విధంగా పాలక మండలికి సంబంధం లేకుండానే కొన్ని అంశాలు ఉంటే పోకడలతో అమలవుతున్నాయని వారు తెలిపారు. ఎన్నికల నిబంధనవళి అమల్లో ఉండగానే 90 మంది ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని తెలిపారు. హెచ్‌ఆర్ కమిటీకి కూడా సమాచారం లేకుండా ఆరు నెలల ముందు బదిలీ అయిన వారిని కూడా మళ్లీ బదిలీ చేశారని ఇది బ్యాంకు చరిత్రలో ఇలాంటి ఎన్నడూ జరగలేదని వారు పేర్కొన్నారు. ఇదంతా పూర్తిస్థాయి చైర్మన్ లేకపోవడం వల్లనే ఇలా అస్తవ్యస్తంగా జరుగుతోందని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తాము పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నిక సాధ్యమైనంత త్వరగా జరగాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

**– మా డిమాండ్లు ఏజెండాలో పెడితేనే సమావేశానికి వస్తాం –**

వచ్చే సమావేశానికైనా తమ డిమాండ్లను ఎజెండాలో పెడితేనే హాజరవుతామని లేకుంటే ఇదే విధంగా నిరసన తెలుపుతూ సమావేశాన్ని బైకాట్ చేస్తామని 14 మంది డైరెక్టర్లు ప్రకటించారు. తమ డిమాండ్లలో మొదటిది పూర్తిస్థాయి చైర్మన్ ఎన్నిక జరపాలని తీర్మానించేందుకు ప్రతిపాదించడం, రెండవది ఖాళీగా ఉన్న నాలుగు డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయడం, మూడవది నిబంధనలకు విరుద్ధంగా 6నెలలు ముందు బదిలీ అయిన అధికారులను మళ్లీ బదిలీలు చేసిన వ్యవహారంపై సమీక్షించి ఆ బదిలీలను నిలిపివేయాలని, అదే విధంగా తాను తప్పుచేశానని ఏసిబి ముందు ఒప్పుకున్నా వేణుగోపాల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వచ్చే సమావేశంలోనైనా ఎజెండా అంశాల్లో చేర్చితే తాము సమావేశానికి హాజరవుతామని పేర్కొన్నారు. లేకపోతే వచ్చే సమావేశానికి కూడా హాజరయ్యేది లేదన్నారు. సహకార చట్టంలోని బైలా ప్రకారం వరుసగా రెండు మూడు సమావేశాలు జరగకపోతే చైర్మన్ లేదా సీఈఓతో పాటు పూర్తి పాలక మండలి రద్దయిపోయినా తమకు అభ్యంతరం లేదని కూడా డైరెక్టర్లు ఘాటుగా వ్యాఖ్యానించారు. మొత్తం మీద ఖమ్మం డిసిసిబిలో మునుపెన్నడూ చూడని సరికొత్త పరిణా మాలు చోటు చేసుకుంటున్నాయి. ఎంతో హుందాగా ఉండాల్సిన ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు లోన చాంబర్‌లో మాట్లాడుకోవాల్సిన వ్యక్తులు బయట గేటు దగ్గరే దురుసుగా వాదులు ఆడుకోవడం వంటి దుస్సాంప్రదాయం కొనసాగడం పట్ల డైరెక్టర్లంతా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో తుళ్లూరు బ్రహ్మయ్య, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, బి.రాజశేఖర్, లక్కినేని సురేందర్, మేకల మల్లిబాబుయాదవ్, జనగం కోటేశ్వరరావు, నూకల సైదులు ఉన్నారు.

# 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:**

జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరగకుండా గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, శుక్రవారం జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నాపత్రాలు చేరుకుంటాయని వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని సిఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూంనుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని రిసెప్షన్ సెంటర్‌లో టిజిఎస్‌పిఎస్‌సి అధికారులకు అందజేయాలని ఆదేశించారు.

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్‌లకు సిఎస్ తెలిపారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవదిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు.వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలన్నారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతునేస్తం కార్యక్రమం కింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు.

అదే విధంగా వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతలయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిని సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సిఎస్ పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేదించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు.పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సందర్భంగా టిటిపిఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, ఏ చిన్నపొరపాటు లేకుండా సజావుగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్‌ఫోన్స్, ట్యాబెట్స్, పెన్‌డ్రైవ్స్, బ్లూటూత్ డివైస్, వాచేస్, వాలెట్, హ్యాండ్ బ్యాగ్స్, జ్యువెల్లరీ, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్‌పేట్స్, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, రికార్డింగ్ పరికరాలు అనుమతి లేదని, ప్రిస్కింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. అభ్యర్థులు షూస్ వేసుకొని రావద్దని తెలిపారు. హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్లి చూసుకోవాలని అన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి 3పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు,18403 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. 13 సెక్టార్లుగా విభజించి, 13 ఫ్లయింగ్ స్కాడ్‌లను నియమించినట్లు చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు రెండు విడతులుగా శిక్షణా కార్యక్రమం చేపట్టినట్లు శుక్రవారం ఫ్లయింగ్ స్కాడ్ శాఖాధికారులు, రూట్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని ఏర్పాట్లు చేపట్టి పరీక్షలు సజావుగా విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా రవాణాధికారి ఆఫ్రీన్, సిద్దిఖీ, డిప్యూటీ ఆర్‌ఎం భవాని ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మహబూబాబాద్,జూన్6,(ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే వ్యాదులు దరిచేరవని ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్‌నగర్, బెస్తబజార్, గుమ్మునూర్, ఇంద్రానగర్, కృష్ణకాలనీలలో ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాదులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం అన్నారు. ఇంటి పరిసరాలలో నీటి



నిల్వలు లేకుండా చూసుకోవాలని, టైర్లు, కొబ్బరిబొండం, కుంటలు, చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు, జెట్‌కాయిల్స్ వాడాలన్నారు. ఈగల ద్వారా వాంతులు, విరోచనాలు, కలరా వంటి వ్యాదులు వస్తాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. భోజనం ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 30సంవత్సరాలు పైబడిన వారందరికి బిపి, షుగర్ పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అబాకార్డు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎంవోలు డాక్టర్ రమ్యలత, డాక్టర్ కిరణ్మై, డాక్టర్ నర్మద, ఎంఎల్‌హెచ్‌పిలు దీపిక, నితిష్‌గౌడ్, సిస్టర్లు, ఆశాలు పాల్గొన్నారు.





## పిడుగుపడి గడ్డివాము దగ్ధం

మరిపెడ,జూన్6,(ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు పిడుగు పడి గడ్డివాము దగ్ధమైన సంఘటన మరిపెడ మండలంలోని వెంకంపాడు గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుడు బూర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం రమేష్‌కు నాలుగు ఎకరాల పొలంలో పండిన గడ్డిలో బుధవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులతో గడ్డివాముపై పిడుగుపడి పూర్తిగా దగ్ధమైంది. రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా బలరాంనాయక్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్6,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి పోరిక బలరాంనాయక్ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా మైనార్టీ నాయకులు ఎం.డి అరుణ్ ల ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాంనాయక్ గతంలో కేంద్ర మాజీమంత్రిగా పనిచేసి ప్రజల మన్ననలను చురగొని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం సంతోషకరంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బలరాంనాయక్ అని కొనియాడారు. వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని సాయిబాబా వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనగిరి వేణు, కామేశ్వర్‌రావు, నారాయణమూర్తి, సోమ శ్రీనివాస్, కృష్ణారావు, సాంబయ్య, కృష్ణమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**-జెడ్పిహెచ్ఎస్ మాధవపురం ప్రధానోపాద్యాయులు బద్రినారాయణ**

మహబూబాబాద్,జూన్6,(ప్రభాతవార్త)

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని మండలంలోని మాధవపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాద్యాయుడు సంకా బద్రినారాయణ అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటా తిరిగి విద్యార్థుల వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ తొడుసు వీరలక్ష్మి, సభ్యులు శైలజ, ఉపాద్యాయిని ఉపాద్యాయురాళ్లు స్నేహలత, సుజాత, సౌభాగ్య, రమాదేవి, సంగీత, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

మహబూబాబాద్,జూన్6,(ప్రభాతవార్త)



మున్సిపాలిటి పరిధిలోని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పోకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్‌నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములలో గృహనిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వం మారినా అధికారుల తీరు మాత్రం మారడం లేదన్నారు. మున్సిపాలిటిలో ఒక్కో సర్టిఫికెట్‌కు ఒక్కో రేటు చొప్పున అధికారులు తమ సేవలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. జిల్లా అధికారులు స్పందించకుంటే ఈ నెల 11న మున్సిపాలిటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనునాయక్, రాములునాయక్, బాలాజీనాయక్, బావ్‌సింగ్, లాల్‌సింగ్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్6,(ప్రభాతవార్త)

నేడు మున్సిపాలిటి పరిధిలో విద్యుత్ తీగెల కింద ఉన్న చెట్లు కొట్టే కార్యక్రమం వలన విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ నవ్య శ్రీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపాలిటి పరిధిలో వెంకటేశ్వరబజార్, నెహ్రూసెంటర్, డాక్టర్ స్ట్రీట్, మార్కెట్ ఏరియా, కంకరబోడ్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియాల్లో ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, జూన్ 6, (ప్రభాతవార్త)



ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనార్థాలపై గురువారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. జాతీయ పర్యావరణ వేడుకల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వస్తువులను నిత్య జీవితంలో వాడటం వల్ల ఎన్నో అనార్థాలు ఎదురవుతాయన్నారు. ఒకసారి వెంటనే వదవేయాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం

కురవి,జూన్6,(ప్రభాతవార్త)





మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు వహీద్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. ఉపాద్యాయులు విజయ్‌రాజ్, విజయలక్ష్మి, మల్లికార్జున్, రాజు, ప్రభాకర్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బ్యాటరీల వేలంపాట

మహబూబాబాద్,జూన్6,(ప్రభాతవార్త)

జిల్లా పోలీస్ కార్యాలయంలో అపరిచిత, గుర్తుతెలియని వాహనాల నుండి స్వాదీనం చేసుకున్న టైర్లు, బ్యాటరీలు, విడి సామాగ్రిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహించినట్లు అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య తెలిపారు. సుమారు 50మందికి పైగా ఈ వేలంపాటలో పాల్గొన్నారని మొత్తం 90,500కు వేలం వేయడం జరిగిందన్నారు. అట్టి సొమ్మును జిల్లా ట్రెజరిలో డిడి ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఏవో సూపరింటెండెంట్ బి.సోములునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అనతిలోనే నేలతల్లిని ముద్దాడిన అన్నధాత

**సంగెం, జూన్ 6, ప్రభాతవార్త :**
అన్నధాత సుఖీభవ అన్నారు పెద్దలు, అన్నం పెట్టే రైతన్న సుభక్షితంగా ఉంటేనే ఈ భూగోలంపై నివశిస్తున్న సబ్బండ ప్రాణకోటి జీవన మనుగడకు ఎలాంటి ముప్పు వాటిల్లదు. రైతు ఒక అల్ప జీవి, ఆరు గాలం కష్టం చేయడమై రైతు యొక్క నిరంతర ప్రక్రియ దేనికైన ముందే వ్యవసాయ పనుల్లో అరాటపడుతూ సాటి రైతు కంటే నేనే ముందుగా విత్తనాలు నాటాలి అనే ద్రుక్పదంతో, అధిక దిగుబడులు సాధించాలనే పోటీ తత్త్వంతోనే రైతులు ఒకరిని చూసి మరొకరు వడి వడిగా ముందే వ్యవసాయ పనుల్లోకి నిమగ్నమవుతారు. ప్రతి సంవత్సరము రైతు రెండు పర్యాయాలు పంట పండిస్తాడు. ఇందులో వానాకాలం, యాసంగి ఈ రెండు పంటలపై రైతు ఆధారపడి ఉంటాడు. కానీ ఈ పంటలపై గ్యారంటీ లేదు. ఎప్పుడు ఏమౌంతుదో ఏ నష్టం వాటిల్లుతుందో తెలియదు. వాతావరణం అనుకూలిస్తూచే పంటలు చేతికి వస్తూందనే నమ్మకం కలుగుతుంది రైతుకు, చిట్ట చివరికి చేతిక అందిన పంట కూడా తినకుండ నష్టపోయే అవకాశం ఉంది. ఈ నేపధ్యంతోనే రైతులు ముందస్తుగానే కార్తుల బలము చూసుకుంటూ కృత్తిక, రోహోణి, మృగశీర, ఆరుద్ర, చిన్నపూసాల, పెద్దపూసాల, అసలేరు, మగ, పుగ ఇంకా కార్తుల వారిగా పంటలు వేస్తారు. ఇందులో బలమైన కార్తి రోహిని కార్తి మాత్రమే, ఈ కార్తిలో వేసిన విత్తనాలు మంచిగా మొలుస్తాయని పంటలు అధిక దిగుబడి వస్తాయి అనేది రైతుల యొక్క ఆది నుండి వచ్చే నమ్మకం. ఈ నెల శనివారం రోజున వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి రైతులు పత్తి విత్తనాలు నాటారు. కానీ వాతావరణం శాఖ వారు మాత్రము తెలంగాణ రాష్ట్రానికి ఈ నెల 11న రుతుపవనాలు తాకనున్నాయి అని తెలిపారు. కానీ అందుకు బిన్నంగా రోహిని కార్తలో ముందస్తు వర్షం కురవడముతో రైతులు మాత్రము వడివడిగా అత్యంత ఉత్సహంతో పత్తి విత్తనాలు నాటుతున్నారు. వీటి అనుకూలంగా మధ్య మధ్యలో వర్షం కురిస్తేనే విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉంటుంది. లేదంటే భూమి బిగుసుకపోయి నాటిన విత్తనాలు మొలకెత్తకుండ నష్టపోయే అవకాశం ఉందంటూ వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు తొందరపడవద్దుఅని రుతుపవనాలు పూర్తి స్థాయిలో వచ్చి అనుకూలంగా వర్షాలు కురిసి భూమిలోని వేడి తగ్గిన తరువాతనే రైతులు వివిధ రకాల పంటల నాటుకోవాలని సూచిస్తున్నారు. ఇది ఇలా ఉంటే నేటి గురువారం రాత్రి కురుసిన వర్షానికి ముందుగా పత్తి విత్తనాలు నాటిన రైతు కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. దీనితో మిగతా రైతులు మండల పరిదిలోని ఆయా గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుడానికి కాడేడ్ల మెడలకు గంటలు కట్టి, వాటికి కుంకుమ బొట్టులు పెట్టి ఆ నేల తల్లిని ముద్దాడి కొబ్బరి కాయలు కొట్టి ఆనందోత్స వాలతో అన్నదాతలు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయి ఉండడముతో గ్రామ వీధులు బోసి పోతున్నాయి. అయా గ్రామాల్లో వ్యవసాయ పండుగా వాతావరణం కనిపిస్తుంది. దీనితో రైతులు రైతు కూలీలను అక్క చెల్లి అవ్వ అంటూ వారితో ఎంతో ప్రేమ అప్యాయతగా పలకరించుకుంటూ వారితో అత్యంత సన్నిహితముగా ఉంటూ ఏమైనా అపధ వచ్చిదంటే కూలీ వారికి డబ్బులు ఇస్తుంటారు రైతులు. ఇది అంతా ఎందుకు అంటే ముందస్తు కూలీ కొరత కోసమే కూలీ వారిని ఆకట్టుకోవడానికి వారి వారి వ్యవసాయ పనులకోసం వర్సలు పెట్టి పిలుస్తూ వారి యొక్క పనులను పూర్తి పంట కాలము చేతి అందే వరకు వారితో అప్యాతంగా అనురాగంగా ఉంటారు. ఏదీ ఏమైనా రైతులు నష్టపోకుండా కల్తీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను అందించి రైతులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట ప్రభుత్వాలను రైతులు కోరుతున్నారు.





# ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను తెలియజేయాలి: కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసేలా ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పాల్వంచ జడ్పీ బాలికొన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈనెల 6 నుంచి 19వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో గృహాలను సందర్శించి విద్యార్థులు చదువుతున్న పాఠశాలల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడిలో అందిస్తున్న సృజన్మాతకతో కూడిన విద్య, సదుపాయాలపై తల్లిదండ్రులకు




అవగాహనను కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరిచిన సదుపాయాలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఈనెల 12న పాఠశాలల పున:ప్రారంభించే నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, రాతపుస్తకాలను పంపిణి చేస్తామన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం



అమ్మ ఒడి -ప్రభుత్వ బడి, ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదాలతో శాస్త్రీ రోడ్ వరకు ప్రదర్శన నిర్వహించి, మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, డీఈవో వెంకటేశ్వరాచారి, సంక్షే మాధ కారి విజేత, ఎంపీడీవోలు, ఎంఈ వోలు, విద్యాశాఖ సమన్వయకర్తలు, కమీషనర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడిలు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయి:కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:**
రైతుల డిమాండ్ మేరకు పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. వ్యవసాయ అధికారులు ఇచ్చే టోకెన్‌లను తీసుకొని పాక్స్ సెల్‌పాయింట్‌కి వెళ్లి జిలుగు విత్తనాలను పొందవచ్చున్నారు. పచ్చిరొట్ట విత్తనాలను 60శాతం రాయితీతో అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 224.7క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చంద్రుగొండ మండలానికి 350 క్వింటాళ్ల విత్తనాలకు



కేటాయించామన్నారు. అందనంగా మరో 150క్వింటాళ్ల రవాణాలో ఉన్నాయన్నారు. రాయితీ విత్తనాల మొలకశాతాన్ని పరిశీలించి రైతులకు ఇస్తున్నామన్నారు. ఈ విత్తనాలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి రావాల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందని, అయినా జిల్లాలో విత్తనాలకు కొరత లేదని ప్రకటనలో తెలిపారు.

## తొర్రూరు వార్త

# పోలీసులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ



**వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:**
జూలై 1వ తేదీ నుండి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ జోన్ డీసీపీ పోలీస్ అధికారులు సూచించారు. వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక ములుగు రోడ్‌లోని ఎల్‌బి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతులను సెంట్రల్ జోన్ డీసీపీ ముఖ్యఅతిదిగా హాజరై శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. వరంగల్, హనమకొండ డివిజన్‌లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డీసీపీ మాట్లాడుతూ.. జూలై 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేదీ నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికీ విడతలవారీగా శిక్షన తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా నిధులు నిర్వహించగలం అని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యం అవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నందిరామ్ నాయక్, దేవేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు గోపి, శివకుమార్, మల్లయ్య, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డితో పాటు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తగూడెం టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:**
సింగరేణిలో పనిచేస్తున్న కన్వేన్సీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ యూనియన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో జీఎంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. మినిమం వేజెస్ ప్రకారం జీవోలు ఇప్పించగలరని, భూ నిర్వాసితులు పేరు మీద మధ్యవర్తి వాహనాలు తీసుకొని డ్రైవర్‌కు రూ.12 వేలు జీతాలు ఇస్తున్నారని, కాంట్రాక్టు మారినా కూడా కొత్త వాహనాలు వస్తే అదే డ్రైవర్లను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ డ్రైవర్స్ ప్రెసిడెంట్ శ్యాం, మహబూబ్ ఆలీ, ఉదయ్, ధన్‌రాజ్, తాజుద్దీన్, రవీందర్, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు వార్త

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

వర్షాకాలంలో ఎదురయ్యే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటి నివారణ కొరకు చర్యలు చేపడుతున్న పంచాయతి, ఆరోగ్యశాఖ అధికారులకు సహకరించాలని పంచాయతి కార్యదర్శి భీమానాయక్, గూడూరు వెల్‌నెస్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి గోపిమన ోహర్‌రాజు, ఎఎన్‌ఎం జ్యోతినిర్మల కోరారు. సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నేపథ్యంలో కార్యాచరణ చేపట్టేందుకు గురువారం స్థానిక పంచాయతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతి పరిధిలో పారిశుద్య నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా వంటి కార్యక్రమాలను నిత్యం కొనసాగించడం జరుగుతందని, ప్రతి శుక్రవారం చేపట్టే ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధానంగా వర్షాకాలంలో దోమల వ్యాప్తి కారణంగా సంభవించే డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధుల బారిన పడకుండా ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాల్లో వాడకపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పంచాయతి కార్యాలయం నుండి సైడ్ కాలువల్లో దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ వేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలోని



పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇబ్బందికర పరిస్థితులు గమనించిన సమాచారాన్ని వెంటనే అందజేయాలని కోరారు. ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రతను అధిగమించి పంచాయతి పరిధిలో ఎలాంటి నష్టం జరగకుండా బయటపడ్డామని, వర్షాకాలంలో కూడా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరస్పర భాగస్వామ్యంతో కృషి చేయాలని, ఇందుకు అందరి సహకారం అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సెకండ్ ఎఎన్‌ఎం ప్రమీల, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రామక్క, రాధ, ఉమ, ఆశ వర్కర్లు రాధిక, అరుణ, శారద, అమృత పాల్గొన్నారు.

# మూడేళ్లుగా మోక్షం లేని సెంట్రల్ లైటింగ్

## అలంకార ప్రాయంగా విద్యుత్ స్థంభాలు

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై చేపట్టిన సెంట్రల్ లైటింగ్ సిస్టంకు మూడేళ్లుగా మోక్షం లేకుండా పోయింది. దీంతో సెంట్రల్ లైటింగ్ కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంభాలు అలంకార ప్రాయంగా మారిపోయాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల తహసిల్ కార్యాలయం నుండి నర్సంపేట రోడ్డులోని పెంట్రోల్‌బంక్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసారు. మూడేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తొలుత రోడ్డు మధ్య డివైడర్లు నిర్మించారు. ఇది జరిగిన ఏడాది కాలం తర్వాత నెమ్మదిగా డివైడర్ల మధ్య విద్యుత్‌పోల్స్ నాటి లైట్లు కూడా ఏర్పాటు చేసారు. కాని ఇప్పటి వరకు ఆ లైట్లు వెలిగిన పాపాన పోలేదు. పేరుకే సెంట్రల్ లైటింగా అన్న చందంగా ఉన్న విద్యుత్ పోల్స్‌ను నిత్యం చూస్తు నిట్టూరుస్తున్న పట్టణ వాసులు అటు ఎన్‌హెచ్ అధికారుల పట్టింపులేని ధోరణిని, ఇటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని దుయ్యబడుతున్నారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా ఉన్న గూడూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కొత్త లుక్‌ను ఇస్తుందని ఆనందపడిన పట్టణవాసులకు నిరాశే మిగిలింది. జాతీయ రహదారి నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా, అసంపూర్తిగా జరగగా మిగిలిన పనులు కూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొని ఉంది. రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రెయిన్స్‌కు రోడ్డుకు మధ్య సిసి చేసి నీట్‌గా చేయాల్సిన కాంట్రాక్టర్ రెండేళ్లగా పట్టించుకోకుకుండా వదిలేయడంతో వర్షాలు కురిసిపుడు



ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. రోడ్డుకు-సైడ్ డ్రెయిన్స్‌కు మధ్య వర్షపునీరు నిలిచి నీటి కుంటలను తలపిస్తున్నాయి. రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారులు తమ సౌకర్యం కొరకు దుకాణాల ముందు మోరం పోసుకుంటుండడంతో ఎక్కడికక్కడ గుంతలమయంగా మూరుతున్నది. ఇప్పటికైనా ఎన్‌హెచ్ అధికారులు గూడూరులో నెలకొని ఉన్న దుస్థితిపై ధృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. భారీ వర్షాలు కురియక ముందే జాతీయ రహదారిపై ఇబ్బందులు ఏర్పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

# కేసముద్రంలో బలరాంనాయక్ జన్మదిన వేడుక

*కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మానుకోట ఎంపి బలరాంనాయక్ 59వ జన్మదిన వేడుకను కేసముద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు రావుల మురళిల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. బలరాంనాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరిద్దరితో పాటు నాయకకులు దస్రునాయక్, సిహెచ్ వసంతరావు, వోలం రమేష్, అల్లం గణేష్, అయుబ్‌ఖాన్, కమల్, ముజ్జ, నవాజహ్మద్, రషీద్‌ఖాన్, తాజొద్దీన్, కుమార్, మోహన్, బద్య, శక్రు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ రవీందర్‌రావు ఆధ్వర్యంలో నూతనంగా అమలు చేస్తున్న 'తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం'ను డిపాజిట్‌దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు నోడల్ అధికారి రజిత కోరారు. ఈమేరకు గురువారం గూడూరులోని డిసిసిబి బ్రాంచ్‌ను సందర్శించిన రజిత డిపాజిట్ పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఏడాది కాలపరిమితితో ఉండే ఈ డిపాజిట్లకు అత్యధికంగా 8.10శాతం వడ్డీని బ్యాంకు చెల్లిస్తుందని, ఈ అవకాశం సెప్టెంబర్ 1వ తేది వరకే ఉన్నందున డిపాజిట్‌దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# పోటాపోటీగా బలరాంనాయక్ జన్మదిన వేడుక

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ మండల, బ్లాక్ శాఖల ఆధ్వర్యంలో గురువారం మానుకోట ఎంపి బలరాంనాయక్ జన్మదిన వేడుకను పోటాపోటీగా నిర్వహించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో నాయకులు కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. బలరాంనాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దొరల గడీలు వేదికగా చేసుకొని నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న, చల్ల వెంకట్‌రెడ్డి, యాకాంబ్రం, కట్ల విష్ణు, పెసరి శివ, హెచ్చు శివకృష్ణ తదితరులు పాల్గొనగా మండల శాఖ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మాలు, శంకర్, యాకయ్య, రవిసింగ్‌రాథోడ్, జోగయ్య, సయ్యద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలంలో బడిబాటకు శ్రీకారం

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమాన్ని గూడూరు మండలంలో కూడా గురువారం ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని హైస్కూల్స్‌తో సహా మొత్తం 90 పాఠశాలల పరిధిలో బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గూడూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు గురువారం గ్రామపంచాయతి కార్యాలయంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో పర్యటించి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి వారికి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం సదాశివ, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, ఉపాధ్యాయులు హరిశంకర్, సునిత, శ్రీనివాస్, శ్రీధర్, అనిల్‌కుమార్, మహబూబలీ, సులోచన, యాకలక్ష్మి, నిర్మల, సంధ్యారాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# బలరాంనాయక్ గెలుపుపై హర్షం

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*



మానుకోట ఎంపిగా బలరాంనాయక్ భారీ మెజారిటితో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించారు. బలరాంనాయక్ గెలుపు తర్వాత తొలిసారిగా గూడూరు పిఎసిఎస్ కార్యాలయానికి చేరుకున్న చైర్మన్ లింగారెడ్డిని కత్తి స్వామితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి మిఠాయిలు తినిపించారు. అనంతరం మండలంలో ఎంపి ఓటింగ్ సరళిని, సాధించిన మెజారిటీ గురించి చర్చించారు. ఎంపి ఎన్నికల పోలింగ్‌శాతం తక్కువగా వచ్చినప్పటికీ మండలం నుండి ఆయనకు 11వేల పైచిలుకు మెజారిటీ రావడం పట్ల చల్ల లింగారెడ్డి హర్షం వ్యక్తం చేసారు. ఆయనను కలిసిన వారిలో కన్నబోయిన వెంకన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. గురువారం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడితో కలసి పట్టణంలోని కిసాన్‌అగ్రిమాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన దుకాణంలో ఉన్న పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న విత్తనాల స్టాక్ వివరాలను, ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, రైతులకు అమ్మిన విత్తనాల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. ప్రతిరోజు వచ్చిన సరుకు వివరాలు, రైతులకు అమ్మిన విత్తనాల వివరాలు, ముగింపు స్టాక్ వివరాలు రికార్డులో వ్రాయాలన్నారు. లూస్ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు నమోదు చేస్తామన్నారు. డివిజన్, మండలాల వారిగా టాస్క్‌ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని వారు ప్రతి రోజు విత్తన దుకాణాలను తనిఖీ చేసి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# గ్రూప్-I ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి



ఈ నెల 9న జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 9 వ తేదిన నిర్వహించే టిజిపిఎస్సి, గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్, అబ్బ ర్వర్లు, ఇన్విజిలేటర్స్, ఛీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగన స్క్వాడ్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి, గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పాటించాల్సి న నియమ, నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గ్రూప్-1 పరీక్ష అత్యంత కీలకమైన పరీక్ష అని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల ఉజ్వల భవిష్యత్ దృష్ట్యా ఎలాంటి చిన్న తప్పుకు అస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులను సూచించారు. పరీక్షను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4394 మంది అభ్యర్థులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. గ్రూప్ వన్ పరీక్ష కోసం 5 రూట్లను ఏర్పాటు చేసి రూట్ల వారిగా 5 గురు రూట్ ఆఫీసర్లను, 5 ఫ్లయింగ్ స్కాడ్ లను, 17 మంది సి.ఎస్ లను 17 మంది అబ్జర్వర్లు, 160 మందికి ఒక బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లను, అలాగే ప్రతి పరీక్ష కేంద్రానికి ఇద్దరు చెకింగ్ అధికారులు, ఇద్దరు ఐడెంటిఫి కేషన్ అధికారులు, బయోమెట్రిక్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. 9వ తేది ఉదయం 10:30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని అభ్యర్థులు ఉదయం 0 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని అన్నారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ లు, అబ్జర్వర్‌లు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఏలాంటి చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అనిన వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించాలని అన్నారు. ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ లు అబ్బర్వర్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు ఉదయం 6:30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్లు, డిజిటల్ వాచ్ లు, పేజర్లు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి పరీక్ష కేంద్రానికి రావాలని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీరు సౌకర్యం కల్పించాలని అన్నారు. అభ్యర్థులు ఒక రోజు ముందే అంటే 8వ తేదిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని, దానివల్ల 9వ తేదిన నిర్ణీత సమయానికి అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సమయాన్ని తెలిపేందుకు ప్రతి అరగంటకు ఒకసారి గంట కొట్టాలని ఆయన స్పష్టంచేశారు. దివ్యాంగులైన అభ్యర్థులకు టిబీపీఎస్సీ నిబంధనల ప్రకారం 50 నిమిషాలు ఎక్కువ గడువు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఎక్కువ గదులు ఉన్న పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు తమ గదిని సత్వరం గుర్తించడానికి వీలుగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో టేబుల్స్ సరైనవి ఉండేలా చూడాలని అధికారుకలని ఆదేశించారు. అనంతరం బయో మెట్రిక్ హాజరు ఏ విధంగా తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రీజియనల్ కో ఆర్డినేటర్ శ్యాం సుందర్, వర్టికల్ డిఎస్పి నారాయణ, ఏవో మహేష్ బాబు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన...

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11:40 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి హెలికాప్టర్ లో 12:30 గంటలకు పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల బ్యారేజ్ కు చేరుకొని సుందిళ్ళ బ్యారేజి పరిశీలన చేస్తారని, అనంతరం సుందిళ్ళ నుండి 1 గంటకు బయలుదేరి 01:15కి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం బ్యారేజ్ కు చేరుకుంటారని అధికారులు తెలిపారు. 01:15 నుండి 01:45 వరకు అన్నారం బ్యారేజ్ ని పరిశీలిస్తారని, అనంతరం 01:45కి అన్నారం బ్యారేజి నుండి బయలుదేరి 2 గంటలకు మేడిగడ్డకు చేరుకొని భోజనం చేస్తారని, అనంతరం 3 గంటల నుండి 4 గంటల వరకు మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలిస్తారన్నారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాదుకు బయలుదేరి వెళ్తారని వారు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మొదలుపెట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట,జీల్గులలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల పున:ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని



అధికారులకు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డా.కడియం కావ్య

ప్రభాతవార్త-బాలసముద్రం:

ప్రభాతవార్త-బాలసముద్రం వరంగల్ లోక్ సభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా భద్రకాళి అమ్మవారిని వరంగల్ ఎంపీ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండే విధంగా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అలాగే వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కావాల్సి న తోడ్పాటును అందించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.



